


# తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com

రిపోర్టర్లు కావలెను...
తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన నెంబరు : 90108 80040

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 01 సంచిక : 322 వెల : 4 పేజీలు : 08 మంగళవారం 28 - 04 - 2026


2 లో

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- బీజేపీ తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శ
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందన్న టీపీసీసీ చీఫ్
- వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు రిపీట్ కావాలని ఆకాంక్ష

# 'కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు కొత్త పార్టీ సంగతి తర్వాత'

- తెలంగాణ రాష్ట్ర సేనపై స్పందించిన సీఎం
- 'కొత్త పార్టీ సంగతి తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా
- బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది భవిష్యత్ లేదు
- ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు'
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



**తొలివార్త, హైదరాబాద్, ఏప్రిల్ 27 :**
కవిత కొత్త పార్టీ తెలంగాణ రాష్ట్ర సేన ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా? ఊడుతుందా? కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానేందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కవిత మాటలకు సమాధానం చెప్పాలని - మిగతా 2 లో

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం


2 లో

- ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- కోదండరాం, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదన్న అజారుద్దీన్


2 లో

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

- బీజేపీలో చేరిన ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు
- బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనం
- ఈ విలీనాన్ని రాజ్యసభ ఛైర్మన్ ఆమోదించారన్న కిరణ్ రిజిజు

## అకోలాలో దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

- 46.9 డిగ్రీలు నమోదు
- నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు
- దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన



2 లో

# మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

**తొలివార్త, ఢిల్లీ, ఏప్రిల్ 27 :**
మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో నేడు బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు.తాను - మిగతా 2 లో


2 లో

## 144 ఏళ్ల క్రితం కేదార్‌నాథ్

- అరుదైన ఫొటో పంచుకున్న ఆనంద్ మహీంద్రా
- కేదార్‌నాథ్ 1882 నాటి అరుదైన ఫొటోను పంచుకున్న ఆనంద్ మహీంద్రా
- నాటి యాత్రకు రోడ్లు, రైళ్లు, హెలికాప్టర్లు లేవని గుర్తుచేసిన పారిశ్రామికవేత్త
- అప్పట్లో యాత్రకు సమయం, సహనం, విశ్వాసం ముఖ్యమని వ్యాఖ్య
- ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని కాపాడుకోవాలని సూచన
- ప్రస్తుత యాత్ర ప్రారంభమైన వేళ పాత జ్ఞాపకాలను గుర్తుచేసిన వైనం


2 లో

## పద్మశ్రీ అవార్డులు-2027 నామినేషన్లకు తుది గడువు

- పద్మ అవార్డులు 2027 నామినేషన్లకు జూలై 31 తుది గడువుగా నిర్ణయం
- సామాన్యులు సైతం స్వయంగా నామినేట్ చేసుకునే అవకాశం
- మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచన


2 లో

## పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీఎం
- సమస్య పరిష్కారానికి ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని వెల్లడి
- ప్రతి మూడు గంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశం




- విశాఖలో అట్టహాసంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు
- ప్రముఖులతో వెలిగిపోయిన వేదిక
- ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి.. హాజరైన సీఎం చంద్రబాబు
- పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, గవర్నర్లు, ప్రజాప్రతినిధుల హాజరు
- వేడుకల్లో పాల్గొన్న క్రికెట్ దిగ్గజం సచిన్, ఏయూ పూర్వ విద్యార్థి, సినీ దర్శకుడు త్రివిక్రమ్
- 25 వేల మందికి పైగా విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో నిండిన ప్రాంగణం

**తొలివార్త, విశాఖపట్నం , ఏప్రిల్ 27 :**
శత వసంతాల చారిత్రక ప్రస్థానానికి గుర్తుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం విశాఖపట్నంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేశానికి ఎందరో మేధావులను, రాజకీయ ప్రముఖులను, ఉన్నతాధికారులను అందించిన ఈ సరస్వతీ నిలయం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికైంది. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం - మిగతా 2 లో

# రాబోయే వందేళ్లలో ఏయూ చరిత్ర సృష్టిస్తుంది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వందేళ్ల వేడుక రోజు చెబుతున్నాన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏయూ శతాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమం
- సీఎం చంద్రబాబు ఉత్తేజపూరిత ప్రసంగం
- యూనివర్సిటీ అభివృద్ధికి రూ.112 కోట్ల విలువైన 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఆవిష్కరణలు, స్టార్టప్‌లతో పారిశ్రామిక రంగానికి ఏయూ అనుసంధానం కావాలని పిలుపు
- గత వైభవాన్ని స్మరిస్తూనే భవిష్యత్‌కు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**తొలివార్త, విశాఖపట్నం , ఏప్రిల్ 27 ::**
"వంద సంవత్సరాల వేడుక రోజు చెబుతున్నా, రాబోయే వంద సంవత్సరాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) మరో సరికొత్త చరిత్రను సృష్టిస్తుంది... ప్రపంచంలోనే ఓ ఉత్తమ బ్రాండ్‌గా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ఉత్సాహాన్ని చూస్తుంటే వారి ఆనందం ఆకాశాన్ని తాకుతోందని అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వందేళ్ల ఏయూ పండుగ ఒక చారిత్రక ఘట్టమైతే, ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం మరో చరిత్ర అని అన్నారు. గూగుల్ కంటే ముందే ఏయూ తన ఖ్యాతితో ప్రపంచాన్ని విశాఖతో అనుసంధానం చేసిందని, వివిధ దేశాల విద్యార్థులు- మిగతా 2 లో

# సంపాదకీయం

## ‘చీపురు’వదిలేసిన చద్దా



అరవింద్ కేజ్రీవాల్ అనుమానించినట్టే జరిగింది. రాఘవ్ చద్దా తమ మనిషి కాదని, మా పార్టీలో ఉంటూ బీజేపీ పక్షాన పనిచేస్తున్నాడని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొంతకాలంగా చేస్తున్న విమర్శలు శుక్రవారం నాటి పరిణామాలు గమనించినవారికి నిజమేనని అనిపించివుంటాయి. బీజేపీతో చేతులు కలుపుతున్నారంటూ రాఘవ్‌చద్దాని రాజ్యసభలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన కేజ్రీవాల్ ఏకంగా ఏడుగురి తిరుగుబాటును ఊహించగలిగారో లేదో మరి. చద్దాతో పాటు బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీల్లో అశోక్ మిట్టల్ ఉండటం మరింత పెద్ద దెబ్బ. ఇరవైరోజుల క్రితం చద్దా హోదాని స్వీకరించిన వ్యక్తి కూడా తిరుగుబాటుదారుల్లో ఒకరు కావడం విశేషం. రాజ్యసభలో మూడింట రెండువంతులమంది సభ్యులను ఎత్తుకుపోయినందుకు భారతీయ జనతాపార్టీని ‘ఆపరేషన్ కమల్’ అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నిందిస్తోంది. ఇంతకాలం తప్పుడు పార్టీలో ఉన్న చక్కనిమనిషి తానని చద్దా చెప్పుకుంటున్నారు. పదిహేనేళ్ళపాటు ఆప్‌కోసం చెమటానెత్తురూ చిందించి దానిని పెంచిపెద్దచేశానని, తనబోటివారిని వెళ్లగొట్టడమే పనిగా పెట్టుకున్న కేజ్రీవాల్ కేవలం తన స్వార్థంకోసమే పార్టీ నడుపుతున్నారు తప్ప, ప్రజలకోసమూ దేశం కోసం కాదని చద్దా విమర్శిస్తున్నారు. ఆవిర్భావం నాటి ఆదర్శాలు, లక్ష్యాలు వదిలేసి వ్యక్తి ప్రయోజనాలకోసం నడుస్తున్న పార్టీలో ఉండటం కంటే పెద్ద శిక్ష ఏదీ లేదంటున్నాడు ఆయన. రాజ్యసభలో తన హోదాని తొలగించినప్పుడు చద్దా తన గురించి తాను చాలా చెప్పుకున్నారు. అనేక ప్రజాసమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం కృషిచేశానన్నారు. కానీ, ఇప్పుడు ఆప్ అధిష్ఠానం తన గొంతునొక్కేసి ఇంతకాలమూ తనను నోరువిప్పనివ్వలేదని అంటున్నారు. ఇకపైన, సభలో సమధికోత్సాహంతో, అంకితభావంతో ప్రజల పక్షాన పోరాడతానని హామీ ఇస్తున్నారు. కరడుగట్టిన బీజేపీ వ్యతిరేక పార్టీలో ఉండగా ప్రజల గురించి మాట్లాడలేకపోయానంటున్న వ్యక్తి ఇప్పుడు నేరుగా అధికారపక్షంలో చేరిన తరువాత ఏదో చేస్తానంటున్నారు. బీజేపీలో ఇలా చేరగానే ఆ పార్టీ అద్భుతంగా, ఆదర్శవంతంగా చద్దాకు కనిపించడంలో తప్పుపట్టాల్సిందేమీ లేదు. ప్రధాని నరేంద్రమోదీ ధైర్యసాహసాలను కీర్తిస్తూ, ఉగ్రవాదాన్ని అంతం చేయడంలోనూ, దేశాన్ని ఆర్థికంగా ఉన్నతస్థాయిలో నిలబెట్టడంలోనూ ఆయనను మించినవారెవ్వరూ లేరని, గత ప్రధానులెవ్వరూ చేయని సాహసాలు మోదీ చేశారని చద్దా తేల్చేశారు.చద్దా స్థానంలోకి వచ్చి కూర్చున్న పదిరోజులకే మిట్టల్ వ్యాపారాలమీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ దాడులు చేసింది. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ సహా పంజాబ్, హర్యానాల్లో అనేక రంగాలకు మిట్టల్ వ్యాపార సామ్రాజ్యం విస్తరించివుంది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగబోతున్న పంజాబ్‌లో ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటినుంచే ఆపరేషన్ మొదలెట్టేశారని ఆప్ అప్పట్లోనే విమర్శించింది. ఈడీ దాడులు జరిగిన పదిరోజుల్లోనే మిట్టల్ కూడా బీజేపీలో చేరిపోయారు. మిట్టల్‌పై దాడులు చద్దా చలువేనని ఆప్ ఆడిపోసుకుంటోంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ ఫిరాయింపులను తేలికగా తీసిపారేస్తున్నట్టు కనిపిస్తూ, రాష్ట్రరాజకీయాలమీద దాని ప్రభావం పెద్దగా ఉండబోదన్నట్టు ఏదేదో చెబుతున్నారు. కానీ, ఒక్క స్వాతి మలివాల్ మినహా మిగతా ఆరుగురూ పంజాబ్‌కు చెందిన వారే కనుక, ఈ పరిణామం ప్రభావం చిన్నదేమీ కాదు. పంజాబ్‌ను గెలుచుకున్న తరువాత అక్కడ నుంచి పెద్దలసభకు వెళ్ళిన వీరిలో చద్దా, మలివాల్ మాత్రమే పార్టీ ఆవిర్భావంతో సంబంధం ఉన్నవారు. పంజాబ్ రాజకీయాల్లో పేరున్న చద్దా ఒక్కడే బీజేపీలో చేరివున్నా ఆప్‌కు అంత సమస్యవుండేది కాదేమో. కానీ, ఆయన ఏకంగా రాజ్యసభలో పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేసేశారు. పార్టీ ప్రతిష్ఠ, వ్యక్తిగతంగా కేజ్రీవాల్ పరువు ఈ పరిణామంతో దెబ్బతింటాయి. పదేళ్ళక్రితం యోగేంద్రయాదవ్, ప్రశాంత్ భూషణ్‌తో ఆరంభమైన గెంటివేతలన్నీ మళ్ళీ ప్రస్తావనకు వస్తున్నాయి. ఆప్ వ్యవస్థాపకులను కేజ్రీవాల్ తన నియంతృత్వవైఖరితో దూరం చేసుకుంటున్నారన్న విమర్శలు పెరుగుతాయి. లిక్కర్ కుంభకోణంలో ఆప్‌ను నానాబాధలూ పెట్టి, కేజ్రీవాల్ సహా కీలకమైన నాయకులందరినీ జైళ్ళలోకి నెట్టి, ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలన్న కలను బీజేపీ ఎట్టకేలకు నెరవేర్చుకుంది. పంజాబ్‌నుంచి కూడా ఆప్‌ను గెంటివేసే పని ఈ ఫిరాయింపులతో మొదలై, ఎక్కడకు చేరుతుందో చూడాలి.

# రాబోయే వందేళ్లలో ఏయూ చరిత్ర సృష్టిస్తుంది

మొదటిపేజీ తరువాయి - ఇక్కడ చదవడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్ర విభజన తర్వాత మొట్టమొదటి కేబినెట్ సమావేశాన్ని ఏయూలోనే నిర్వహించామని, ఇది ఈ వర్సిటీకున్న ప్రత్యేకతను చాటుతోందని గుర్తుచేశారు.ఏయూ చారిత్రక నేపథ్యాన్ని, దానికి సేవ చేసిన మహానుభావులను చంద్రబాబు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి జైపూర్ రాజా విక్రమ దేవ్, గజపతి, పిఠాపురం, బొబ్బిలి రాజవంశీయులు చేసిన కృషిని మర్చిపోలేమని అన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన కట్టమంచి రామలింగారెడ్డి తొలి వీసీగా బలమైన పునాది వేస్తే, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. వెంకయ్య నాయుడు వంటి ఎందరో రాజకీయ ఉద్దండులను,



పారిశ్రామికవేత్తలను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.112 కోట్లతో 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే ఆవిష్కరణలకు, స్టార్టప్‌లకు వేదిక కావాలని పిలుపునిచ్చారు. నాలెడ్జ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.“పని చేసే బాధ్యత మాది, సహకరించే బాధ్యత మాది, కానీ నిరూపించుకోవాల్సిన బాధ్యత మీదే” అంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. బంగారం లాంటి విద్యార్థులు, మంచి ప్రొఫెసర్లు ఉన్నారని, ప్రపంచంలోని జ్ఞానాన్ని ఇక్కడికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గతం స్ఫూర్తితో భవిష్యత్‌లో ఏయూ మరో అద్భుతమైన చరిత్ర సృష్టిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# విశాఖలో అట్టహాసంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి - అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఒడిశా గవర్నర్ కె. హరిబాబు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఈ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల ఘనతకు గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. వర్సిటీ అభివృద్ధి పనులను కూడా ఇదే వేదిక నుంచి ప్రారంభించారు.పరిశోధనలకు ఆయువుపట్టుగా, ఎన్నో ఆవిష్కరణలకు వేదికగా నిలిచిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఘన చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల కోసం సుమారు 25 వేల మందికి పైగా ప్రస్తుత, పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. వారి కోసం మూడు భారీ జర్మన్ షెడ్లను ఏర్పాటు చేసి, 36 విభాగాలుగా సీటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రధాన వేదికకు ఇరువైపులా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, ఆకర్షణీయమైన




అలంకరణలతో ప్రాంగణం కొత్త కాంతులతో వెలిగిపోయింది. ఈ శతాబ్ది ఉత్సవాలు విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోనున్నాయి.

# పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి - పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం సూచించారు.రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా



అధికారులు స్పందించాలని వివరించారు.అంతేకాకుండా పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లై ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. సమస్య పరిష్కారానికి నిన్న రాత్రి నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై సీఎం వివరణ కోరారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో సాధారణ పరిస్థితిని తెచ్చేందుకు అధికారులు, ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉదయం డిస్పాచ్ సెంటర్ల నుంచి వెళ్లిన ఆయిల్ ట్యాంకర్లు ఈ రోజు సాయంత్రం వరకూ రిటైల్ బంకులకు చేరుకుంటాయని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తెలిపారు.అంతేకాకుండా స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని సీఎం సూచించారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ఎటువంటి జాప్యం లేకుండా ఆయిల్ ట్యాంకర్లు చేరుకునే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

## ‘కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు కొత్త పార్టీ సంగతి తర్వాత’

మొదటిపేజీ తరువాయి - సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కవిత చెబుతున్నట్లు కేసీఆర్ ఎవరి బందీలో ఉన్నారని, కేసీఆర్ మర మనిషా మనసున్న మనిషా అని కవితకు జవాబివ్వాలన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోనని కేసీఆర్ దేవుడిపై ఒట్టు వేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎక్స్‌పైరీ గడువు తీరిందని ఇక ఆ పార్టీతో పనిలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన శవంతో సమానమని, కేసీఆర్ తన శత్రువు కాదని కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే అన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని కోరుకుంటోంది ఆయన కుటుంబమేనని అన్నారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి - ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయని, అన్నింటిని అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదని అన్నారు.

## మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం

మొదటిపేజీ తరువాయి - హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు.గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన ‘మా-మాటి-మనుష్’ నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.

## అకోలాలో దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి - మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది.వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి


మొదటిపేజీ తరువాయి - రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అడ్డదారుల్లో ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం బూత్ లెవల్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు మన వద్ద అమలవుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. వచ్చేసారి 2023



ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు తమ సమయంలో 80 శాతాన్ని పార్టీ కోసం కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తు విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# 144 ఏళ్ల క్రితం కేదార్‌నాథ్

మొదటిపేజీ తరువాయి - 2026 కేదార్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. పరమశివుడి పవిత్ర క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శీతాకాలం తర్వాత తిరిగి తెరుచుకోవడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ హిమాలయాల నడుమ కొలువైన ఈ శివయ్యను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు కఠినమైన ప్రయాణాన్ని సైతం లెక్కచేయకుండా వస్తున్నారు. యాత్ర ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, ఒకప్పటి కేదార్‌నాథ్ యాత్ర ఎలా ఉండేదో గుర్తుచేస్తూ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఆయన తన ‘ఎక్స్’ ఖాతాలో 1882లో తీసిన కేదార్‌నాథ్ ఆలయ అరుదైన ఫొటోను పంచుకున్నారు. ఇది కేదార్‌నాథ్‌కు సంబంధించిన అత్యంత పురాతన ఫొటోలలో ఒకటిగా భావిస్తున్నారు. ఈ ఫొటో తన దృష్టిని వెంటనే ఆకర్షించిందని ఆయన పేర్కొన్నారు.ఈ ఫొటో తీసిన



సమయంలో కేదార్‌నాథ్‌కు చేరుకోవడానికి సరైన రోడ్లు, రైలు మార్గాలు గానీ, హెలికాప్టర్లు గానీ అందుబాటులో లేవని మహీంద్రా తన పోస్ట్‌లో గుర్తుచేశారు. “హిమాలయాల ఒడిలో కొలువైన శివయ్య నిలయం” అంటూ కేదార్‌నాథ్‌ను అభివర్ణించిన ఆయన, ఆ రోజుల్లో యాత్రకు వెళ్లాలంటే అపారమైన సమయం, సహనం, అన్నింటికీ మించి దృఢమైన విశ్వాసం ఉండాలని అన్నారు. యాత్రికులకు అప్పట్లో గమ్యం కంటే ప్రయాణమే యాత్రలో కీలకమైన అనుభూతిని ఇచ్చేదని ఆయన వివరించారు.ప్రస్తుతం సాంకేతికత పెరిగి, సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల ఎక్కువ మంది భక్తులు సులభంగా దర్శనం చేసుకోగలగడం మంచి పరిణామమేనని అంగీకరిస్తూనే, ఆయన ఒక ఆలోచన రేకెత్తించే ప్రశ్నను లేవనెత్తారు. “యాత్రలో నెమ్మదిగా ప్రయాణిస్తూ, ఆ ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం లేదా?” అని ఆయన ప్రశ్నించారు. వేగం పెరిగిన ప్రస్తుత ప్రపంచంలో గమ్యం చేరడమే కాకుండా, ఆ ప్రయాణంలో లభించే అనుభవాన్ని కూడా మనం కోల్పోకుండా చూసుకోవాలనే సందేశాన్ని ఆయన తన పోస్ట్ ద్వారా పరోక్షంగా అందించారు.

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం



మొదటిపేజీ తరువాయి - జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు అధికారికంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనమయ్యారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ ఈ విలీనాన్ని ఆమోదించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.బీజేపీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఎంతో క్రమశిక్షణ కలిగిన వారని, పార్లమెంటరీ నిబంధనలకు లోబడి పనిచేసే వారంటూ కిరణ్ రిజిజు కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించిన మంత్రి, ఇదే సమయంలో విపక్షాల ‘ఇండి’ కూటమిపై విరుచుకుపడ్డారు. తుక్డే-తుక్డే ఇండి అలయన్స్‌కు గుడ్ బై చెప్పే సమయం వచ్చింది అంటూ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

## పద్మశ్రీ అవార్డులు-2027 నామినేషన్లకు తుది గడువు

మొదటిపేజీ తరువాయి - దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే పద్మ అవార్డుల కోసం నామినేషన్లు లేదా సిఫార్సులు పంపేందుకు జూలై 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు



సోమవారం వెల్లడించింది.ఈ ఏడాది మార్చి 15న ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, నామినేషన్లను కేవలం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. దేశంలో పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అత్యంత గౌరవప్రదమైన పురస్కారాలుగా గుర్తింపు పొందాయి.నామినేషన్లు పంపేవారు సంబంధిత వ్యక్తి సాధించిన అసాధారణ విజయాలు, సేవలను వివరిస్తూ గరిష్ఠంగా 800 పదాలకు మించకుండా ఒక సైటేషన్ జతచేయాలని హోం శాఖ సూచించింది. పద్మ అవార్డులను “ప్రజల పద్మ” (పీపుల్స్ పద్మ)గా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి పౌరులందరూ తమను తాము నామినేట్ చేసుకోవడంతో పాటు ఇతరులను కూడా సిఫార్సు చేయవచ్చని తెలిపింది.సమాజంలో నిస్వార్థ సేవ చేస్తున్న మహిళలు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు వంటి వారిని గుర్తించి నామినేట్ చేయాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు సహా ప్రభుత్వ సేవకులు ఈ అవార్డులకు అర్హులు కారని, అయితే వైద్యులు, శాస్త్రవేత్తలకు దీని నుంచి మినహాయింపు ఉందని స్పష్టం చేసింది. 1954లో ప్రారంభమైన ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటిస్తారు.

# ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సూచనకు స్పందించిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ

## గిరిజన యువతి యువకులకు ఉచిత క్రికెట్ శిక్షణ

**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలి వార్త) :** గిరిజన యువతి యువకుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారికి ఉన్నత అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేపట్టిన ప్రత్యేక చొరవకు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ సానుకూలంగా స్పందించింది. అకాడమీ నిర్వాహకుడు రంజిత్ మరియు ప్రధాన కోచ్ తేజ గిరిజన బాలబాలికలకు పూర్తిగా ఉచితంగా క్రికెట్ శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు మే 1వ తేదీ నుంచి ప్రత్యేక సమ్మర్ క్రికెట్ క్యాంప్ నిర్వహించి భద్రాచలం డివిజన్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని గిరిజన యువతి యువకులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.కోచ్ తేజ మాట్లాడుతూ,"ఎమ్మెల్యే వెంకట్రావు, గిరిజన యువత కోసం ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహించాలని కోరారు. ఆ సూచనను గౌరవిస్తూ చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కొనసాగుతున్నంత కాలం గిరిజన యువతకు పూర్తిగా ఉచిత శిక్షణ అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని



తెలిపారు.కేవలం ఆట నేర్పడమే కాకుండా క్రీడాకారుల్లో క్రమశిక్షణ, ఫిట్‌నెస్, ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం పెంపొందించేలా శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ప్రతిభ కలిగిన పలువురు యువకులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని, తమ అకాడమీ నుంచి శిక్షణ పొందిన పలువురు అండర్-12, అండర్-14 విభాగాల్లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని వెల్లడించారు.భవిష్యత్తులో గిరిజన యువతి యువకులకు జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు కోచ్ తేజ తెలిపారు.ఇక గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఐటిడిఏ పీఓ రాహుల్ ఐఏఎస్ సేవలను భద్రాచలం ప్రాంతం ప్రజలు ప్రశంసిస్తున్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు కృషి చేయడం, గిరిజనుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు "భద్రగిరి మార్ట్"కు ప్రోత్సాహం అందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొంటున్నారు.గిరిజన యువత అభివృద్ధికి ఈ క్రికెట్ శిక్షణ కార్యక్రమానికి కూడా ఐటిడిఏ మద్దతు లభిస్తే మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అదేవిధంగా శిక్షణ పొందే గిరిజన యువతి యువకులకు ఉచిత క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ దుస్తులు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సదుపాయాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభకు మరింత ప్రోత్సాహం లభించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గిరిజన క్రీడాకారులు రాణించే అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# గ్రాంస్కీ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం



**కాప్రా, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం కమలానగర్ కార్యాలయంలో పాసిజానికి వ్యతిరేకంగా పోరాడిన ఇటలీకి చెందిన ప్రముఖ తత్వవేత్త ఆంటోనియో గ్రాంస్కీ 89వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి, సీనియర్ నాయకులు జంపాల శ్రీమన్నారాయణ గ్రాంస్కీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన గొడుగు యాదగిరిరావు, గ్రాంస్కీ ఇటలీ ప్రజాతంత్ర మరియు కమ్యూనిస్టు ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఫాసిస్టు నియంత బెనిటో ముస్సోలిని ప్రభుత్వం ఆయనను జైలులో నిర్బంధించి తీవ్రంగా హింసించిందని, చివరకు అదే జైలులో మరణించారని పేర్కొన్నారు.కోమటి రవి మాట్లాడుతూ, గ్రాంస్కీ ఆలోచనల ప్రకారం కేవలం ఆర్థిక పోరాటాలతో కాకుండా సాంస్కృతిక రంగంలో కూడా ప్రజా ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటలీలో ట్రేడ్ యూనియన్లు బలంగా ఉన్నప్పటికీ సాంస్కృతిక రంగంలో జోక్యం లేకపోవడం వల్ల పాసిస్టు శక్తులు బలపడినట్లు చెప్పారు.ప్రస్తుత భారతదేశ పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ, సంస్కృతి, జాతీయత పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గ్రాంస్కీ సూచించిన విధంగా ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ప్రత్యామ్నాయ దృక్పథంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.గద్దల నరసింహారావు గ్రాంస్కీ జీవితం గురించి వివరించగా, జంపాల శ్రీమన్నారాయణ ఆ కాలం నాటి రాజకీయ పరిస్థితులు, నిర్బంధాలు, మితవాద శక్తుల వైఖరిని వివరించారు. జయరాజు, భాస్కర్ రావు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, అరుణ్, ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మల్లేశం, నరసింహారావు, భాస్కర్ రావు, రవి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కార్యక్రమంలో పాల్గొన్న లకావత్ గిరిబాబు.

## కొనిజర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు.

**కొణిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** కొనిజర్ల మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బో దపోతుల బాబు మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జండా ఎగరవేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల మండల కేంద్రంలోని ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లకావత్ గిరిబాబు మాట్లాడుతూ ముందుగా బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు . బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి



ఇప్పటివరకు జరిగిన ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదురైనా తెలంగాణ సాధన లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన ఈ ఉద్యమశీ శక్తివంతమైన పార్టీ నేడు రాజకీయ శక్తిగా మారిందని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం బి ఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట్ల శ్రీనివాసరావు, బోడబోతుల బాబు దేరంగుల బ్రహ్మం పోగుల శ్రీను గోపవరం మాజీ సర్పంచ్ చిరంజీవి మల్లుపల్లి మాజీ సర్పంచ్ రాయల నాగయ్య, సింగరాయపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు రావుల వెంకయ్య, కాశీం బల్ల సతీష్ బండారి రాంబాబు జట్ల శ్రీనివాస్, గుడ్ల ప్రభుదాస్ కిన్నెర రాదా, రైతుబంధు మాజీ కన్వీనర్లు దొడ్డపనేని రామారావు, కిలారు మాధవరావు, సింగరాయ పాలెం గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు ఖాదర్ బాబు, వీరన్న సర్పంచులు రుణావత్ శ్రీను గుగులోతు చందు వెంకటేశ్వరరావు గొల్లమందల ఆదిత్య నాగేశ్వరరావు నాగరాజు, చల్ల మోహన్ రావు, మండల పార్టీ కార్యదర్శి పొట్లపల్లి జేడయ్య, రావురి సురేష్ గోపాలరావు శివ వెంకటేశ్వర్లు రాందాస్ నాగయ్య నరసింహ కృష్ణ భాష తదితరులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అధికారులు,బంకు యజమానులు ఇంధనం కొరత లేకుండా సరఫరా చేయాలి

## మాజీ,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు

**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలి వార్త) :** పాల్వంచ మండలంలోని పలు పెట్రోల్ బంక్ లను సందర్శించిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల, పెట్రోల్ బంకుల యజమానులతో నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసరాలు అయ్యాయని, అధికారులు, బంక్ యజమానులు ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు.పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ, రిలయన్స్, ఏపీ స్టీల్స్ పెట్రోల్ బంక్ లను సోమవారం కొత్వాల, సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పెట్రోల్ డీజిల్ బంక్ యజమానులతో కొత్వాల మాట్లాడారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చిన పట్టణ పోలీస్ ఎస్సై నాగరాజు,తో మాట్లాడారు. పెట్రోల్ బ్యాంకు యజమానులతో కొత్వాల శ్రీనివాస రావు, మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. పౌర సరఫరాల అధికారులు పెట్రోల్, డీజిల్ కొరత లేదని, అన్నీ బంక్ లలో సరిపడా ఇంధనం సరఫరా అవుతుందని అంటుండగా, బంక్ యజమానులు పెట్రోల్ కొట్టకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ వివరాలను పెట్టాలని, పెట్రోల్ లేకపోతె నో-స్టాక్ బోర్డు పెట్టాలన్నారు. ఫోన్-పే లేదని అంటున్నారని, ఓన్లీ కాష్ పేమెంట్ అనే బోర్డు పెట్టాలని అన్నారు. ఆయిల్ పోస్ట్ పవర్ రావడం లేదని, పంపిణి ఆపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో బంక్ యజమానులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.







# కొనిజర్ల మండలంలో ఫెర్టిలైజర్స్ ఫెస్టి సైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ బంద్ విజయవంతం




**కొనిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు నేడు రాష్ట్ర వ్యాప్త బంధు చేయడం జరిగింది. డీలర్ల చిరకాల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు మండలాలు మరియు గ్రామాలలో ఎరువులు విత్తనాలు మరియు పురుగుమందుల దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా డీలర్ల అసోసియేషన్ ప్రభుత్వం ముందు ప్రధానంగా నాలుగు డిమాండ్ లో ఉంచింది.

**ఎఫ్ ఓ ఎల్ సౌకర్యం** : డీలర్లు అందరికీ తప్పనిసరిగా ఎరువుల ఉచిత రవాణా అందించాలి.

**లింకు సిస్టమ్ రద్దు** : ఎటువంటి ముందస్తు లింకులు లేకుండానే ఎరువులు మరియు విత్తనాలు సరఫరా చేయాలి.

**కమిషన్ పెంపు:** ఎరువుల డీలర్ల మార్జిన్ కమిషన్ పెంచాలి.

**చట్టపరమైన వేధింపుల నివారణ** : ఎంక్వయిరీ స్టాక్స్ శాంపిల్ సెలక్షన్ మరియు కొత్త చట్టాల పేరుతో డీలర్లపై అనవసరంగా పెడుతున్న కేసులను శిక్షలను నిలిపివేయాలి. ఈ బందుకు కొనిజర్ల మండలంలోని డీలర్లు పూర్తి మద్దతు ప్రకటించారు. నేడు ఒక్కరోజు పాటు దుకాణాలను పూర్తిగా మూసి వేస్తున్నట్లు వారి స్పష్టం చేశారు. ఆ సమస్యలను ప్రభుత్వ సానుకూలంగా స్పందించి పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని డీలర్ల ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలుగ కూడదనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నిరసన చేపట్టినట్టు అసోసియేషన్ వెల్లడించింది.

# దిల్‌సుఖ్‌నగర్ లో ఘనంగా మయూర హాస్పిటల్స్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

## ఆయుర్వేదం, ఆధునిక వైద్యం, ఏఐ టెక్నాలజీల కలయికతో మెరుగైన సేవలు

## ఆరోగ్యకరమైన సమాజమే మా లక్ష్యం: మయూర హాస్పిటల్స్ ఎండీ. డాక్టర్ హను యెడ్లూరి

**ఎల్బీనగర్ ( తొలి వార్త) ప్రతినిధి :** దిల్‌సుఖ్‌నగర్ ఆధునిక వైద్య శాస్త్రానికి, ప్రాచీన ఆయుర్వేదానికి, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను జోడించి వినూత్న రీతిలో వైద్య సేవలు అందిస్తున్న 'మయూర హాస్పిటల్స్' తమ నూతన బ్రాంచ్‌ను దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా ప్రారంభించింది.దిల్ సుఖ్ నగర్ లోని ఏషియన్ హాస్పిటల్ పక్కన ఉన్న దత్తసాయి అపార్ట్‌మెంట్స్ (ఫ్లాట్ నెం.201)లో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక ఆసుపత్రి.. ఆయుర్వేదం మరియు ఆధునిక వైద్య విధానాల మేలు కలయికతో రోగులకు సేవలందించేందుకు సిద్ధమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ హను యెడ్లూరి మాట్లాడుతూ ఆసుపత్రి పనితీరు మరియు లక్ష్యాలను వివరించారు. గత మూడు సంవత్సరాలుగా మయూర హాస్పిటల్స్ ద్వారా మోడ్రన్ సైన్స్, ఆయుర్వేదం మరియు ఏఐల టెక్నాలజీలను కలిపి వైద్యం అందిస్తున్నామని, దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రారంభించినది తమ రెండవ బ్రాంచ్ అని ఆయన తెలిపారు. షుగర్, బీపీ, థైరాయిడ్, పీసీఓఎస్, గుండె మరియు కిడ్నీ సమస్యల వంటి మెటబాలిక్ వ్యాధులను పూర్తిగా రివర్స్ చేయడం(నయం చేయడం) తమ ప్రధాన లక్ష్యమని



స్పష్టం చేశారు. స్మార్ట్ వాచెస్ లేదా స్మార్ట్ రింగ్స్ ద్వారా రోగుల ఆరోగ్యాన్ని 24 గంటల పాటు మానిటర్ చేస్తామని, తద్వారా గ్లూకోజ్ లెవెల్స్, బ్లడ్ ప్రెషర్, బాడీ కంపోజిషన్, కొలెస్ట్రాల్ వంటివి ఎప్పటికప్పుడు ట్రాక్ చేసి, అలర్ట్ సిస్టమ్ ద్వారా రోగులను అప్రమత్తం చేస్తామని డాక్టర్ హను వివరించారు. "జీవితాంతం దోసెళ్ల కొద్దీ మందులు ఎందుకు మింగాలి?" అని ప్రశ్నిస్తూ తాము ఈ ప్రయాణం మొదలుపెట్టామని ఆయన అన్నారు. వ్యాధి ముదరకముందే వచ్చే డిజార్డర్ దశలోనే దాన్ని గుర్తించి, ఆహార నియమాలు (ఫాస్టింగ్, లో-గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్) మరియు ఆయుర్వేద థెరపీల ద్వారా మందుల వాడకాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. కేవలం అంచనాలతో కాకుండా, ల్యాబ్ టెస్టులు చేసి, ప్యాంక్రియాస్ పనితీరును బట్టి ఏ రోగికి ఎలాంటి ఆహారం కావాలో డేటా ఆధారంగా నిర్ధారించి చికిత్స అందిస్తామన్నారు. గత మూడేళ్లలో 18,000 మందికి పైగా మెటబాలిక్ సమస్యలు ఉన్న రోగులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే, కీళ్ల నొప్పులు, వెన్ను నొప్పి వంటి మొబిలిటీ సమస్యలకు ఎటువంటి సర్జరీలు, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆయుర్వేద థెరపీలు, లైఫ్ స్టైల్ మార్పుల ద్వారా పూర్తి ఉపశమనం కలిగిస్తున్నామని తెలిపారు. లక్షలు ఖర్చయ్యే బైపాస్ సర్జరీలు, డయాలసిస్ స్థాయికి వ్యాధి ముదరకుండా ముందుగానే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి నెలా 3 నుంచి 4 బ్రాంచ్‌లను ప్రారంభించి సేవలను మరింత విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు.ఆరోగ్య సమస్యలు, కన్సల్టేషన్ తదితర వివరాల కోసం ఫోన్ నంబర్లు 89770 30642, 91050 56999 లను సంప్రదించాలని ఆసుపత్రి వర్గాలు సూచించాయి.

# భద్రాచలంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలి వార్త) :** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని భద్రాచలం పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు.ఆనంతరం భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయకుండా చూస్తుందని అంటూ విమర్శించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రబోధ్ కుమార్, మహిళా నాయకురాళ్ళు యుజన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఓబిలినేని శ్రీలతని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలి వార్త) :** అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఓబిలినేని శ్రీలత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,వారి నివాసానికి వెళ్లి, ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గొల్లపల్లి నరేష్, బిక్కసాని సత్యనారాయణ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంఘాల నేతలు



**కాప్రా, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య ఘటనపై బీసీ సంఘాల నాయకులు స్పందించారు. ఆదివారం రోజున ఆయన స్వగ్రామం ముత్తోజి పేటకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, శంకర్ గౌడ్ మరణాన్ని "వీరమరణం"గా పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ బీసీ సంఘం వ్యవస్థాపకులు నిరంజన్ మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు యాజమాన్యం మాటల్లో కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించాలని సూచించారు. కుషాయిగూడ డిపో అధ్యక్షులు గడ్డం యాదగిరి మాట్లాడుతూ, శంకర్ గౌడ్ మరణం తీవ్ర బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వేలాది కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. అలాగే శంకర్ గౌడ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం, ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిపో అధ్యక్షులు చీర ఉపేందర్, ప్రధాన కార్యదర్శి తోడేటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, బండి స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ సమస్యలపై త్వరలో రివ్యూ మీటింగ్ హరిచందన

## కార్మిక విభాగం సెక్రటరీ



**ఉప్పల్, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** కార్మిక విభాగం నూతన సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన హరిచందనను తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘానికి చెందిన ఈఎస్ఐ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డా. దుర్గా పద్మజ, సభ్యులు డా. సతీష్, డా. కళ్యాణ్, డా. వెంకట రెడ్డి, డా. రవి పాల్గొన్నారు. సమావేశంలో ఈఎస్ఐ పరిధిలో ఎదురవుతున్న పలు సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన హరిచందన, సమస్యలను సమగ్రంగా పరిశీలించి త్వరలోనే ప్రత్యేక రివ్యూ మీటింగ్ నిర్వహించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, వైద్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని ఆమె సూచించారు.

# గులాబీ జెండా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా రాష్ట్ర ప్రజల గర్వకారణమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. అలుపెరగని పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఈ చారిత్రక జెండా, సంక్షేమం మరియు అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిందని పేర్కొన్నారు.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గులాబీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కుంటి కృష్ణ, వాసుదేవ్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ నెల్లుట్ల, మల్లేష్, ఉస్మాన్, దయాకర్ రెడ్డి, గణేష్, రాజేష్, రఘువరన్, కృష్ణ గౌడ్, శ్రవణ్ (బీఆర్ఎస్ యూ), రిజ్వాన్, రాపోలు శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఘన సన్మానం



**ఉప్పల్, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాచారంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోట్లాది ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేసిన మహానేత కేసీఆర్ నాయకత్వమే రాష్ట్ర సాధనకు దారి తీసిందని పేర్కొన్నారు. ఉద్యమకారుల నిరంతర పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అందువల్లే ప్రజాప్రతినిధులుగా సేవ చేసే అవకాశం తమకు దక్కిందని తెలిపారు.నాచారం మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో స్థానిక ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, వేముల మారయ్య, మేకల ముత్యం రెడ్డి, దేవులపల్లి యాదగిరి, మంగోలి శివ, రెబల్ రాజ్, తిప్పర్తి రాజబాబు, గుండు రమేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, జంగం అశోక్, గౌడెల్లి రామకృష్ణ, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను అభినందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలివార్త :** అశ్వాపురం మండల పరిధిలోని, నెల్లిపాక బంజర గ్రామం నందు సోమవారం నాడు నిర్వహించిన లంకమల్ల నరసింహారావు దశదినకర్మ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు,పాయం వెంకటేశ్వర్లు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దశదినకర్మల్లో పాల్గొని, నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా,వారి కుటుంబ సభ్యులకు, ధైర్యం చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గొల్లపల్లి నరేష్, బిక్కసాని సత్యనారాయణ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

### మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 27 (తొలివార్త ) :** బూర్గంపాడు మండల పరిధి లక్ష్మీపురం పంచాయతీలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమనికి హాజరైన బూర్గంపాడు మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత లక్ష్మీపురం సెంటర్ లో పార్టీ జెండాను ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, కోట్లాది ప్రజల ఆశయాలను వమ్ము చేయకుండా తెలంగాణ ఉద్యమన్ని విజయవంతం చేసిన మహానేత మన కె సి ఆర్ నాయకత్వమే రాష్ట్ర సాధనకు దారి తీసిందని పేర్కొన్నారు. ఈయన ఉద్యమం వల్ల తెలంగాణ వచ్చింది అని మాట్లాడినారు. ఈ కార్యక్రమనికి లక్ష్మీపురం ఉప సర్పంచ్ యారం పున్నరెడ్డి ,వార్డు సభ్యులు ఎటుకూరి కోటయ్య ,మడకం నాగేశ్వరరావు ,తోకల రమణ,గద్దల రత్నకుమారి ,బొల్లా మాహేశ్వరి ,మాజీ వార్డు మెంబర్ పాలెం దివాకర్ రెడ్డి ,మారం పాపిరెడ్డి ,మాజీ సర్పంచ్ గద్దల ప్రకాష్ ,గ్రామ పెద్దలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండలంలోని పెట్రోల్ డీజిల్ బంకులలో నో స్టాక్ బోర్డులు ఆగిన ప్రజా రవాణా

### అధికారులు స్పందించాలని వాహనదారులు ప్రజలు డిమాండ్





**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 27 (తొలి వార్త) :** అశ్వాపురం మండలంలోని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా నెలకొనడంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు రోడ్లపైకి రావడమే కష్టంగా మారింది. డీజిల్ లేక భారీ లారీలు, వ్యవసాయ రైతుల ట్రాక్టర్లు, సహా ఇతర వాహనాలు బంకుల వద్దనే నిలిచిపోయాయి. మండలంలోని దాదాపు అన్ని పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఆటోలలో డీజిల్ లేక ఆటోలు నడపక అశ్వాపురం మండల కేంద్రానికి ప్రజలు అవసరాల నిమిత్తం కొరకు రావాలంటే, ద్విచక్ర వాహనాలలో పెట్రోల్ లేక, ఆటో లలో డీజిల్ లేక, వాహనాలు నడవక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం నాటికి అత్యవసర వాహనాలకు సైతం పెట్రోల్ డీజిల్ దొరకక తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానిక వాహనదారులు వాపోతున్నారు. ప్రభుత్వాధికారులు, స్పందించి ఇంధన సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని, సమస్యను పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలోని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**వలిగొండ ఏప్రిల్ 27 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తేది 27/04/2026 సోమవారం రోజున వలిగొండ మండలం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రములను ఏఎంసి చైర్మన్ భీమా నాయక్ సర్పంచుల, సంఘ బంధం అధ్యక్షురాలు అధ్యక్షతన ఐకేపీ వరి ధాన్యం కేంద్రాలైన గోకారం, జాలూకాల్వ, నేమిలికాల్వ, వెలువర్తి ఐకేపీ కేంద్రములను ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో గోకారం సర్పంచ్ నూతి ఇందిరా జాలూకాల్వ సర్పంచి గారు మద్దెల మంజుల నెమలి కాల్వ సర్పంచి బందెల సునీత వెలువర్తి సర్పంచ్ చెముడాల అనిత ఏపిఎం సిసి మండల సమైక్య అధ్యక్షురాలు చెర్క తిరుపతమ్మ సంఘ బంధం కార్యవర్గ సభ్యులు అధ్యక్షురాలు రైతులు మార్కెట్ కమిటీ సభ్యులు వివో ఏ ఎస్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి గరుడ స్తంభం విగ్రహం ప్రాణ ప్రతిష్ట



**కొణిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** అమ్మ పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడి గరుడ స్తంభం మరియు విగ్ర ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలను సమర్పించి, ఆ తల్లి యొక్క ఆశీర్వాదాలను పొందారు. అలాగే రోజు గ్రామ ఇంటి ఆడపడుచులు మహిళలు పిల్లలు పెద్దలు అందరూ బోనాలు భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొని శుభం కలగాలని కోరుతూ అన్నివేళలా ఆ భగవంతుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్ కమిటీ వారు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వలిగొండ హెచ్ పి బంక్ వద్ద డీజిల్ కొసం బారులు తీరిన వాహన దారులు, రైతులు



**వలిగొండ ఏప్రిల్ 27( తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం రోజు సాయంత్రం సమయంలోని రైతులకు ట్రాక్టర్ యజమానులు వాహనదారులకు డీజిల్ కొరత ఉండడంతో డీజిల్ ట్యాంకర్ బంకుకు రావడం జరిగినది. హెచ్ పి బంకు వద్ద డీజిల్ కోసం వాహనదారులు రైతులు డీజిల్ క్యాన్లతో వాహనాలతో బంకు వద్ద బారులు తీరి కాన్లతో వాహనాలతో డీజిల్ కోసం లైనులో ఎదురుచూస్తున్నారు. ఈ డీజిల్ కొరత వలన రైతులు వాహనదారులు తదితరులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా డీజిల్ కొరతను నివారించాలని మండల ప్రజలు కోరారు.

## బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి తహసిల్దార్ ఎన్. కరుణశ్రీ



**గుర్రంపోడు ఏప్రిల్ 27 (తొలివార్త) :** జనగణన-2027 విధులను సిబ్బంది అందరూ అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, గడువులోగా పూర్తి చేయాలని గుర్రంపోడు తహసిల్దార్ ఎన్. కరుణశ్రీ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, జనగణన మొదటి దశలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియలో ప్రజల నుండి సేకరించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా సిబ్బంది తమ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, విధులకు వెళ్లేటప్పుడు వెంట ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిళ్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. అనంతరం హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సెస్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ డిజిటల్ కిట్లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, ఎంపీఎస్ఓ సాలయ్య, మాస్టర్ ట్రైనర్లు మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్, తోట సోమయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐటిఎస్)లో రికార్డు స్థాయి ప్లేస్‌మెంట్స్ రీసెర్చ్ విజయాలు




**నారపల్లి, హైదరాబాద్, ఏప్రిల్ 27(తొలివార్త) :** నారపల్లిలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (ఎస్ఐటిఎస్) విద్యార్థులు ప్లేస్‌మెంట్లలో మరియు పరిశోధనా రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించారు.ప్రముఖ కంపెనీలు: హబ్ స్పాట్, టీసీఎస్, టెక్ మహీంద్రా, మరియు మ్యూ సిగ్మా వంటి దిగ్గజ సంస్థలు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నాయి.ఎంపికైన వారు: సుమారు 350o మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఉద్యోగాలను సాధించారు.జీత ప్యాకేజీలు: ఈ ఏడాది అత్యధికంగా 42 ఎల్ పిఏ (సిటిసి), టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థలో 58 మంది విద్యార్థులు ఎంపికై, ఒక్కొక్కరికి 12 లక్షల వార్షిక వేతన (ఎల్ పిఎ) ప్యాకేజీ లభించగా, కనిష్ట ప్యాకేజీ 3 ఎల్ పిఏ గా నమోదైంది.అధునాతన టెక్నాలజీ పరిశోధనలు కళాశాల కేవలం ప్లేస్‌మెంట్లకే పరిమితం కాకుండా, విద్యార్థులను భవిష్యత్తు సాంకేతికత వైపు నడిపిస్తోంది. ఇందులో భాగంగా:నెక్స్ట్-జెన్ టెక్నాలజీస్: విద్యార్థులు క్వాంటం కంప్యూటింగ్, జనరేటివ్ ఏఐ (జెన్ ఏఐ), ఏజెంటిక్ ఏఐ,మరియు ఓపెన్ ఏఐ వంటి అధునాతన రంగాలలో ప్రత్యేక శిక్షణ పొందారు.ఐఈఈఈ పేపర్ పబ్లికేషన్స్: అకడమిక్ విజయాలతో పాటు, పలువురు విద్యార్థులు మరియు అధ్యాపకులు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐఈఈఈ పేపర్లను ప్రచురించి పరిశోధనా రంగంలో కళాశాల పేరును చాటారు.ప్లేస్‌మెంట్ సెల్ కృషి:కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల మార్గదర్శకత్వంలో, ప్లేస్‌మెంట్ సెల్ అందించిన శిక్షణ ఈ విజయాలకు ప్రధాన కారణం. త్వరలోనే మరిన్ని కోర్ కంపెనీలతో మరో విడత డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు కళాశాల తెలిపింది.ఉద్యోగాలు సాధించిన మరియు పరిశోధనలో రాణించిన విద్యార్థులందరికీ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలుపుతూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించింది.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మన గులాబీ జెండా

### అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా..మన గులాబీ జండా



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,ఏప్రిల్ 27,తొలి వార్త ప్రతి నిధి :** అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా.మన గులాబీ జండా 60 సంవత్సరాల కల సాకారానికై పుట్టింది మన జండా, పోరాట పటిమతో ఎందరో త్యాగల స్పూర్తి తో తెలంగాణ రాష్ట్రం సాధించిన ఈ గులాబీ జండా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ మరియు ఇందిరమ్మ కాలనీ, లహరి గ్రీన్ పార్క్, సింహపురి కాలనీల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని భౌరంపేట్ బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సార్ పాత్ర అపారమైనదిమరియు చారిత్రాత్మకమైనది. ఆయన 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ముందుకు తెచ్చి, ప్రాంతీయ అసమానతలు, అన్యాయాలపై గళమెత్తారు. గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారన్నారు. 2009లో ఆయన చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పింది. ఆ దీక్షతో దేశవ్యాప్తంగా తెలంగాణ అంశం ప్రధాన చర్చగా మారింది. దీర్ఘకాల పోరాటం ఫలితంగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇది కేసీఆర్ సార్ పట్టుదల, ధైర్యం, నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. కేవలం రాష్ట్ర సాధనతో ఆగకుండా, రాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి అపారమైనదని. రైతు సంక్షేమం, పేదల కోసం సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి , భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వి.సురేందర్ రెడ్డి,పోలీస్ గోవింద్ రెడ్డి,ధర్మారెడ్డి,మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు నాయకులు మహిపాల్ రెడ్డి , చింత వెంకట్ , బల్వంత్ రెడ్డి , బైండ్ల గోపాల్ , మధుసూదన్ రెడ్డి , కామేశ్వరరావు,అక్రమ్, వంశీ, తిరుపతి,భూషణ్, దిలీప్, ఎల్లయ్య, బాబీ,ప్రభాకర్ మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదం ప్రపంచానికి సమస్యలను సృష్టిస్తుంది

### పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో పడింది

### అమెరికా డాలర్ వద్దు చైనా యువాన్ కావాలి

### పోరాటాల కాలం రాబోతుంది జనములో ఉండి పనిచేయాలి

### సంక్రాంతి మధుసూదన్ రావు ప్రథమ వర్ధంతి సభలో

### సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘువులు

### జీవిత చరిత్ర "మన స్థాయిలో మరో సుందరయ్య" పుస్తకావిష్కరణ




**కొణిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** సామ్రాజ్యవాదం ప్రపంచానికి సమస్యలను సృష్టిస్తుందని, పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో పడిందని, అమెరికా చతికిల పడిందని, అందుకే ట్రంప్ మేక్ అమెరికా... గ్రేట్ ఏగైన్ క్యాంపియన్ ప్రారంభించాలని సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘువులు అన్నారు. సిపిఐఎం లాలాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మార్క్ స్ట్ యోధుడు సంక్రాంతి మధుసూదన్ రావు వర్ధంతి సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు . తొలుత గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు స్మార్క సోభవద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎగరవేశారు. సంక్రాంతి మధుసూదన్ రావు చిత్రపటానికి కొలిట్ బోరియో సభ్యులు విజ్జు కృష్ణన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లో సీరియల్ రాష్ట్ర నాయకులు సోమయ్య ప్రారంభించారు. అనంతరం సంక్రాంతి పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సంక్రాంతి మధుసూదన్ రావు జీవిత చరిత్ర " మన స్థాయిలో మరో సుందరయ్య " పుస్తకాన్ని పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘువులు ఆవిష్కరించారు. జెవివి రాష్ట్ర నాయకులు మల్లంపాటి వీరభద్రరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని పరిచయం చేశారు. అనంతరం పోలీస్ హీరో సభ్యులు విజ్జు కృష్ణన్ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతిరెడ్డి సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పాల్గొన్న సభలో బివి రాఘువులు మాట్లాడుతూ సోసరిజాన్ని నాశనం చేద్దామనుకున్నా ప్రజాస్వామ్యవాద దేశాలు నేడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఇరాన్ పై యుద్ధంతో అమెరికా ఏ విధమైన విజయం సాధించలేదని నేడు ప్రపంచ దేశాలు అమెరికా వద్దు, అమెరికా డాలర్ వద్దు, చైనా యువాన్ కావాలని అంటున్నారు అని తెలిపారు. సామ్రాజ్యవాదం ప్రపంచానికి సమస్యలను సృష్టిస్తుందని అమెరికా చేస్తున్న యుద్ధం వలన నేడు గ్యాస్ డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడుతుందని, ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద దేశాలకు సోషలిస్టులు అంటే భయమని అందుకే అమెరికా క్యూబా పై ఆంక్షలు పెడుతుందని, అమెరికాకు భయపడి మోడీ క్యూబాకు మందులు పంపించడానికి కూడా ఒప్పుకోవడం లేదని విమర్శించారు. ట్రంప్ ఆదేశంతో మోడీ ఇరాన్ నుంచి ఆయిల్ కొనడం లేదని, ఆయిల్ కొరత ఏర్పడితే ఆర్థిక వ్యవస్థ మొత్తం నాశనం అవుతుందని, భారతదేశ ప్రజల మీద వారాలు పెంచడమే మోడీ దేశభక్తిని, 2014 నుంచి మహిళా బిల్లును ఆమోదించకుండా ఇప్పుడు డిలిమిటేషన్ తో మహిళా బిల్లును లింకుపెట్టి మోడీ మహిళలకు ద్రోహం చేశాడని విమర్శించారు. సంక్రాంతి మధుసూదన్ రావు పుట్టి పెరిగిన కాలం ఉద్యమాల కాలం అని, పోరాటాల కాలంలో సంక్రాంతి మధుసూదన్ రావు ఉద్యమంలోనికి వచ్చారని, ఉద్యమాలు ఉవ్వెత్తిన ఎగిసిన కాలాన్ని, ఎదురుదెబ్బ తిన్న కాలాన్ని రెండిటిని సంక్రాంతి మధుసూదన్ రావు చూసారని అన్నారు. పోరాటాల కాలం రాబోతుందని పార్టీ నాయకులు జనంలో ఉండి పనిచేయాలని అన్నారు. ఆర్థిక సరళీకరణ విధానాలు ప్రమాదకరం. రైతు వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టిన రైతు పోరాటం. బిజెపి పాలనలో పది లక్షల మంది రైతులు ఆత్మహత్య. సిపిఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్. మార్క్ లిస్ట్ పోరాటయోధుడు సంక్రాంతి మధుసూదన్ రావు ప్రథమ వర్ధంతి సభలో సిపిఐ ఎం సభ్యులు ఫర్లెట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. ఈ విధానాల వలన బిజెపి పాలనలో పది లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, మోడీ పాలల్లో ఆదివాసీలు దళితులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ రైతు పోరాటంలో 736 మంది రైతులు చనిపోయారని, 56 ఇంచుల ఛాతి ఉన్న మోడీ భయపడి మూడు నల్ల చట్టాలు వెనక్కి తీసుకున్నాడని అన్నారు. సంక్రాంతి మధుసూదన్ రావు వంటి కమ్యూనిస్టు యోధుడు ఉద్యమ చరిత్రను నేటి నాయకత్వం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి మధుసూదన్ రావు ఆశయాలు నాడు నేడు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి



**చౌటుప్పల్,ఏప్రిల్ 27 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రములో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ భూమి కన్వీనర్ బొమ్మిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు జెండా ఎగురవేశారు. ఈ వారు సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కెసిఆర్ 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించి నేటితో 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సమైక్యాంధ్ర నాయకులతో ఏకదాటిగా 14 సంవత్సరాలు కోట్లాడి ఢిల్లీ పీఠన్ని కదలించి పోరాడిన చరిత్ర కల్గిన పార్టీ బిఆర్ఎస్ దాదాపు తొమ్మిదిన్నర ఏళ్లలో పరిపాలన కొనసాగించి,రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని తెలిపారు. మళ్ళీ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో వచ్చే ఎన్నికలలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ కార్యకర్తలు,ప్రజలు, శ్రేయోభిలాషులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి మజ్జిగ ప్యాకెట్లు,పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్,ఊదరి యాదయ్య,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్,చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ,ఢిల్లీ శంకర్ రెడ్డి,ఎండి అత్తహర్ పాషా, ఎండి మున్నా అమేర్,చుక్క యాదయ్య,చెవగొని మహేష్ గౌడ్,జి.జానీ యాదవ్,ఊదరి శ్యాంసుందర్,గుండెబోయిన వెంకటేష్ యాదవ్,నాగరాజు,ఆరుట్ల లింగస్వామి,యిమ్మడి ఈశ్వర్,ఊదరి రాజేష్, మున్నా,అత్తు, శివప్రసాద్,తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తత పేరుతో దందా చేస్తే జైలు ఖాయం

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరిక




**తొలి వార్త ఏప్రిల్ 27, నల్లగొండ :** అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు బాలల భద్రత, రక్షణ, మత్తు పదార్థాలకు "నోచెప్పండి" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని తెలిపారు. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాలరక్ష భవన్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి, నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు. జిల్లాలో దత్తతపై అవగాహన పెంచేందుకు కలెక్టరేట్‌తో పాటు, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చిట్యాల, నాగార్జునసాగర్, చండూరు వంటి పట్టణాల్లో జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో దత్తతపై ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, చారుమతి చైల్డ్ కేర్ సంస్థ నిర్వాహకులు నాగసేనారెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలసదనం మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం... కుషాయిగూడలో కలకలం



**కాప్రా, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బీరప్ప గడ్డ, వెంకటేశ్వర కాలనీ, బాలాజీ నగర్‌కు చెందిన దేవసోత్ సీతారాం తన కుమార్తె డి. సుధ (25) అదృశ్యమైందని ఫిర్యాదు చేశారు.సుధ ఈసీఐఎల్‌లోని శ్రీకర హాస్పిటల్‌లో నర్స్‌గా పనిచేస్తోంది. ఈ నెల 18న కుటుంబ సభ్యులతో ప్రేమ వ్యవహారంపై తలెత్తిన విభేదాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. అనంతరం ఈసీఐఎల్ ప్రాంతంలోని హాస్టల్‌లో ఉన్నట్లు తెలిసినా, ప్రస్తుతం అక్కడ కూడా కనిపించకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.ఏప్రిల్ 26న హాస్పిటల్ వద్ద విచారణ చేపట్టగా, గత రెండు రోజులుగా సుధ విధులకు హాజరు కాలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో ఎన్. సురేష్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసిన కుషాయిగూడ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువతి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని కుషాయిగూడ పోలీస్ ఎస్‌హెచ్‌ఓ భాస్కర్ రెడ్డి తెలిపారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
తెలుగు దిన పత్రిక
మంగళవారం 28 - 04 - 2026

# తాగునీటి బావిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు ఊటుకూరి రంజిత్



**కొణిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** పెద్దగోపతి గ్రామంలో తాగునీటి బావిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దగోపతి గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ కి భావి పరిస్థితిని వివరించి, తక్షణమే మరదలు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని కోరారు. పాము చెరువు సమీపంలోని ఈ బావిని పునరుద్ధీకరణ ద్వారా గ్రామంలోని నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సంబంధిత అధికారులు త్వరతరితన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ జాతి ఆత్మగౌరవ ప్రతీక ఈ గులాబీ జెండా

**చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ (తొలి వార్త) ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు ప్రభాత్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జెండావిష్కరణ చేసి విశ్వప్రేమ్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోటమహేష్ యాదవ్,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, నాగలక్ష్మి, విశ్వప్రేమ్, నర్సిరెడ్డి, కడియం మోహన్ రాజ్, సుధాకర్, అజయ్, రామకృష్ణ, చిన్న యాదవ్,రవి యాదవ్, జలంధర్, పులి కిరణ్, ప్రశాంత్, చింటు,అఖిల్,గణేష్, శ్రీధర్, నాగరాజు, మహేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగున్నర కోట్ల గొంతుకలను ఏకం చేసిన గులాబీ జెండా పండుగ 26వ ఆవిర్భావ దినోత్సవం

**జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ ( తొలి వార్త) ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న ఆశయాలు, లక్ష్యాలను స్మరించుకుంటూ, ప్రజా సేవలో బిఆర్ఎస్ పార్టీ పాత్రను మరింత బలపర్చాలని సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, రుద్ర యాదగిరి, పండుగ ప్రవీణ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అమ్మ పాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొణిజర్ల ఏప్రిల్ 27 తొలి వార్త :** అమ్మపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు తెలంగాణ నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబు జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా వార్డ్ మెంబర్ తేజావత్ రామ్మూర్తి కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జడ రాజకుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావించి 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ సంవత్సరంలో అడుగు పెడుతూ తెలంగాణ సాధించిన పార్టీగా పది సంవత్సరాల పరిపాలించి తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్ నాయకత్వంలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పరచడంలో కేసీఆర్ సారథ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాల వారికి అందించడం జరిగిందని. కెసిఆర్ నాయకత్వంలో ప్రజలందరూ కూడా సంతోషంగా ఉన్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం ధారగాలి వెంకటేశ్వర్లు షేక్ చాంద్ మియా, రావెల శ్రీనివాసరావు నెల్లూరి సత్యనారాయణ పుప్పాల రామలింగం, బానోత్ రాము బానోత్ నాగేశ్వరరావు, ఇసుకల చిన్న రాములు, అయినాల ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్‌లో వాడవాడలా బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 27,తొలి వార్త ప్రతి నిధి :** బి ఆర్ ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. జగన్ నాటి తెలంగాణ రాష్ట్ర సమితి నేడు భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెంది 26 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బిఆర్ఎస్ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా జగన్ గారు మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా మొదలైన బి.ఆర్.ఎస్ ప్రస్థానం టిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించి నేడు టిఆర్ఎస్ గా రూపాంతరం చెంది రాష్ట్ర సాధన తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కీలకపాత్ర వహించిందని అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్. నాయకులు. కొలుకుల జైహింద్. వేణు యాదవ్. మల్లారెడ్డి.. ఆజాం. హనుమంతు. యాదగిరి. దాసు. విట్టల్ ముదిరాజ్. సాజిద్. నాని. బ్రహ్మచారి. మనోజ్. ప్రభాకర్. ఇంద్ర గౌడ్ జ్యోతి. రాయి విగ్నేష్. మెట్ల శీను. నరసయ్య. ముంతాజ్ పాపిరెడ్డి. గోపాల్. బసవేశ్వర మహేందర్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## లేనిన్ నగర్లోని సమస్యలను పరిష్కరించండి

**ప్రజవానిలో సిపిఐ నాయకుడు సదానందం వినతి**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 27,తొలి వార్త ప్రతి నిధి :** చింతల్ సర్కిల్ లోని రోడమేస్త్రి డివిజన్ పరిధిలో వచ్చే లేనిన్ నగర్ సి బ్లాక్ లో డ్రైనేజ్ లైన్ పాడైపోయిందని,అలాగే హైమాక్స్ లైట్ కావాలని కోరుతూ నేడు మునిసిపల్ మరియు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో జరిగిన ప్రజవానిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ నగర్ సి బ్లాక్ లోని చౌరస్తా వద్ద వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో అక్కడ కూర్చొని మందు తాగి అనేక గొడవలు సృష్టిస్తున్నారని గతంలో ఇదే అంశంపై ఇంటి పత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని కావున వెంటనే ఆ స్థలాన్ని సందర్శించి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా లెనిన్ నగర్ లోని సి బ్లాక్ లో స్ట్రీట్ నెంబర్ 7 లో డ్రైనేజ్ లైన్ వేసి చాలా సంవత్సరాలు అయినందువల్ల నిత్యం పొంగుతుందని వెంటనే డ్రైనేజీ లైన్ ను మార్చి కొత్తది వేయాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కోశాధికారి సదానందం స్థానికులు మహబూబ్,రాజు చిన్నారి,అనిత మరియు విజయ తదితరులు పాల్గొన్నారు.

# రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగిసిన విద్యార్థుల ఉచిత ఐఐటీ,జేఈఈ,నీట్,ఎంసెట్ కోచింగ్

**విద్యార్థులకు ఉచిత మెటీరియల్ అందజేసిన రత్నం ఫౌండేషన్**

**ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్**

**మొగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,ఏప్రిల్ 27 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ,జేఈఈ,నీట్,ఎంసెట్ కోచింగ్ 45 రోజులు విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా సోమవారం రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెటీరియల్ ను ఐఐటీ జేఈఈ,నీట్,ఎంసెట్ లకు సంబంధించిన పుస్తకాలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు వారి చేతుల మీదుగా పుస్తకాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలు ఉపయోగించుకుని ఎంసెట్, ఐఐటి, నీట్, ఎంసెట్ లలో మంచి ర్యాంకులు సాధించి రత్నం ఫౌండేషన్ వారికి,మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొరారు.45 రోజులుగా విద్యార్థులకు ఉచిత కోచింగ్ ను అందజేస్తున్న రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు.మల్లేష్ మరియు అధ్యాపక బృంధాన్ని చైర్ పర్సన్ అభినందించారు.ప్రస్తుత పరిస్థితిలో ఎంతోమంది ధనవంతులు ఉన్నా కూడా విద్య ఉచితంగా ఇవ్వడం లేదు.కానీ ముందుచూపుతో రత్నం ఫౌండేషన్ వారు విద్యని ప్రాధాన్యంగా తీసుకొని నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న విధానాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు.మల్లేష్,ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు యాదాద్రి దబ్బటి శేఖర్,అధ్యాపకులు యు.గణేష్,సనా,సురేఖ,సౌమ్య,శిరీష,సిరి మరియు విద్యార్థినీవిద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలతో భారీ వ్యాపార ప్రణాళికలు జిల్లాలో కొత్త మార్పులు



**నల్లగొండ జిల్లా తొలి వార్త ఏప్రిల్ 27 సోమవారం:** జిల్లాలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేస్తూ, మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, మైనారిటీ కాలేజీ, యంగ్ ఇండియా స్కూల్ వంటి విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అదే ప్రాంగణంలో మార్కెట్, మినీ సూపర్ మార్కెట్, కాఫీ షాప్, స్టేషనరీ దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ స్థాయి నాణ్యమైన సరుకులను అందిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ వ్యాపారాలను పూర్తిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాల కుటుంబాల్లో ఉన్న ఎంబీఏ, బీటెక్ చదివిన యువతకు ఈ వ్యాపారాల్లో ఉపాధి కల్పించాలని సూచించారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సుమారు 18 మంది సిబ్బంది అవసరం ఉంటుందని, వారికి తగిన శిక్షణ ఇచ్చి జిల్లా సమాఖ్య ద్వారా మహిళలను నియమించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహిళా భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా సంఘాలు పరస్పరం చర్చించుకుని వ్యాపారాలపై నిర్ణయాలు తీసుకుని, ప్రభుత్వ మద్దతుతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళ సమైక్య మేనేజర్ అనిత, డీపీఎం వీరయ్య, ఏపీఎం శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి సరిత, కోశాధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతి పాఠశాలలో ఘనంగా సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం





**చౌటుప్పల్,ఏప్రిల్ 27 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశాల భారతి హై స్కూల్ యొక్క సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం వివిఆర్ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా సమ్మర్ క్యాంపు ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు సుజాత శేఖర్,ఆంటోనీ,మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు.ఆంటోనీ ఈ సమ్మర్ క్యాంప్ యొక్క 12 అంశాల గూర్చి వివరించారు.సుజాత శేఖర్ మాట్లాడుతూ.. వేసవి సెలవులను వృధా చేయకుండా సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు చేస్తూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ముఖ్యంగా వేదిక్ మ్యాస్,విద్యార్థుల జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరుచుకోవాలో వివిధ కృత్యాల గూరించి,చేతిరాతను మెరుగుపరుచుకునే విదానం జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య కాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి,పాఠశాల డైరెక్టర్ ఆవుల అశోక్,ఆందోజు నాగభూషణం,మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,సమ్మర్ క్యాంప్ కోఆర్డినేటర్ ఆంటోని,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు జన్మదిన సందర్భంగా



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 27,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (పేట్ బషీరాబాద్) పరిధిలోని మీనాక్షి ఎస్టేట్స్‌లో, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి మూగ జయశ్రీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు జన్మదిన సందర్భంగా జి ఏచ్ ఎం సి పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి గారు, ఝాన్సీ, నల్లనాగుల కృష్ణా, పోల గంగాధర్, ప్రవీణ్ గౌడ్, రాజేష్, ప్రహ్లాద్, రవీందర్ రెడ్డి, చైతన్య మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మధ్య బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ఉప్పల్, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు జన్మదిన వేడుకలను నాచారంలో ప్రత్యేకంగా నిర్వహించారు. బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నాచారంలోని సాధన మానసిక దివ్యాంగుల కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి రామచందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేంద్రంలోని వారికి మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.రవి నాయక్ మాట్లాడుతూ, రామచందర్ రావు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.రామచందర్ రావు మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి, ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచారం సర్కిల్ లో దోమల నియంత్రణపై ఎంఎంసి కమిషనర్ పర్యటన



**ఉప్పల్, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి నాచారం సర్కిల్ లో పర్యటించి దోమల నివారణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్నేహపురి కాలనీ, మల్లిగూడ కాలనీల్లో ఓపెన్ నాలాల్లో దోమల లార్వా పరిస్థితిని ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అధికారులు చేపడుతున్న ఫాగింగ్ మరియు యాంటీ లార్వా ఆపరేషన్లపై సమీక్ష నిర్వహించిన కమిషనర్, కాలనీ వాసులతో మాట్లాడి దోమల సమస్యల గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ డీసీ నిత్యానంద్, ఏఈఈ వెన్నల, డీఈఈ రవి చందన్, ఎంటమాల కనకరాజు, సిబ్బంది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్



**కాప్రా, ఏప్రిల్ 27 (తొలి వార్త) :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు చేధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భువనగిరి నివాసి పాషం శ్రీనివాస్ (53), తండ్రి బిక్షపతి, వ్యాపారి. ఈ నెల 24న ఆయనపై హత్యాయత్నం జరిగింది. ప్రధాన నిందితుడు ఖాజా మరియు శ్రీనివాస్ గతంలో కలిసి పనిచేసినవారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ఏర్పడిన విభేదాల కారణంగా ఖాజా, శ్రీనివాస్‌పై కక్ష పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలో ఖాజా తన డ్రైవర్ అజ్మద్‌తో కలిసి శ్రీనివాస్‌ను హత్య చేయాలని పథకం రచించాడు. పథకం ప్రకారం ఏప్రిల్ 24న మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో రాధికా క్రాస్ రోడ్ వద్ద ఉన్న స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో భోజనం చేస్తున్న శ్రీనివాస్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం విఫలమైంది. ఘటన స్థలంలో నిందితులు వదిలి వెళ్లిన కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా ఏప్రిల్ 26న ఖాజా మరియు అతనికి సహకరించిన అజ్మద్‌ను కుషాయిగూడ ఎస్ ఐ , ఎన్ వెంకన్న భువనగిరి నందు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు మరియు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని-రమేష్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 27 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బాలెం బాలకృష్ణ-రమా దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావనిరమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇంటి సౌభాగ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణారెడ్డి,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం.. 108 సిబ్బంది సమయస్ఫూర్తితో తల్లి-బిడ్డ సురక్షితం



**నల్లగొండ జిల్లా :** నార్కెట్పల్లి, మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఇటుకబట్టిలో పని కోసం వచ్చిన కార్మికుల్లో మహారాష్ట్రకు చెందిన రోషిణి (19) అనే నిండు గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతుండగా 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు.సమాచారం అందుకున్న వెంటనే శాలిగౌరారం అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి హేమంత్, పైలట్ సమీర్ బాబా హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. గర్భిణి వద్దకు అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి ఉండటంతో పైలట్ సమీర్ స్కూప్ స్ట్రెచర్ సహాయంతో గర్భిణిని మోసుకుని అంబులెన్స్ వరకు తీసుకువచ్చారు.నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో అక్కెనపల్లి సమీపానికి రాగానే నొప్పులు తీవ్రంగా మారడంతో అంబులెన్స్‌లోనే అత్యవసరంగా ప్రసవం నిర్వహించారు. ఈఎంటి హేమంత్, పైలట్ సమీర్ సహకారంతో సురక్షితంగా నార్మల్ డెలివరీ జరిగి పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, అనంతరం వారిని నల్గొండ మాతా శిశు ఆసుపత్రికి తరలించి చేర్పించినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. సమయానికి స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిపై స్థానిక ప్రజలు, అధికారులు, వైద్య సిబ్బంది ప్రశంసలు కురిపించారు.

# భార్యను చంపి.. భర్త మిస్సింగ్ డ్రామా.. లేఖతో గుట్టురట్టు!

**భార్యను హత్య చేసి మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చిన భర్త**

**నిందితుడు రాసిన లేఖతో కేసును ఛేదించిన పోలీసులు**

**పాడుబడిన ఇంట్లోని చెక్క పెట్టెలో మహిళ మృతదేహం**

**వివాహేతర సంబంధం అనుమానంతోనే హత్య జరిగినట్టు అనుమానం**

**పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసుల గాలింపు**

గుజరాత్‌లోని సూరత్‌లో ఒళ్లు గగుర్పొడిచే ఘోరం వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసి, ఏమీ తెలియనట్టు ఆమె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి నాటకమాడాడో భర్త. అయితే, నిందితుడు రాసిన ఒకే ఒక్క లేఖ అతడి నేరాన్ని ప్రపంచానికి తెలియజేసింది.సూరత్‌కు చెందిన 40 ఏళ్ల విశాల్ సాల్వి, తన భార్య శిల్పా సాల్వి (39) నాలుగు రోజుల నుంచి కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయించాడు. వృత్తిరీత్యా డైటీషియన్ అయిన శిల్ప కోసం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, వారి ఇంట్లో లభించిన చేతిరాత లేఖతో కేసు అనూహ్య మలుపు తిరిగింది.విశాల్ రాసిన ఆ లేఖ వారి మైనర్ కుమారుడికి దొరికింది. అందులో "తాను పెద్ద తప్పు చేశానని, శిల్ప ఇక బతికి లేదు" అని రాసి ఉండటంతో పోలీసులు దీనిని హత్య కేసుగా నిర్ధారించుకున్నారు. వెంటనే దర్యాప్తును వేగవంతం చేసి, సలబత్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలోని నిందితుడికి చెందిన పాడుబడిన ఇంటిని గుర్తించారు.తాళం పగలగొట్టి లోపలికి వెళ్లగా ఓ మూలన ఉన్న చెక్క పెట్టె నుంచి తీవ్ర దుర్వాసన రావడం గమనించారు. పెట్టెను తెరిచి చూడగా, అందులో పచ్చి సిమెంట్‌తో కప్పి ఉన్న స్థితిలో కుళ్లిపోయిన శిల్ప మృతదేహం బయటపడింది. భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేయడానికి నాలుగు, ఐదు రోజుల ముందే ఈ హత్య జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు.భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయని, భార్యకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే విశాల్ ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు విశాల్ పరారీలో ఉండగా, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు అతని కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి.



# అమెరికాలో ఆకాశాన్నంటిన ధరలు

**జనం బతుకు బండి లాగలేక విలవిల**

**అమెరికాలో నిత్యావసరాల ధరలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు**

**కొత్త టారిఫ్‌లు, యుద్ధంతో పెరిగిన ఇంధన ధరలే ప్రధాన కారణం**

**ఖర్చులు పెరిగి ఆహారం కూడా తగ్గించుకుంటున్న సామాన్యులు**

**కుటుంబాలపై ఏటా 1200 డాలర్ల అదనపు భారం పడొచ్చన్న నిపుణులు**

**ధరల పెరుగుదల కొనసాగితే వడ్డీ రేట్లు తగ్గవన్న ఫెడరల్ రిజర్వ్**



అమెరికాలో సామాన్య ప్రజలు నిత్యావసరాల ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిరాణా సరుకులు, గ్యాసోలిన్ (పెట్రోల్), విద్యుత్ వంటి యుటిలిటీ బిల్లుల ధరలు ఆకాశాన్నంటడంతో వారి జీవనం కష్టతరంగా మారింది. అమెరికా ప్రభుత్వం కొత్తగా విధించిన టారిఫ్‌లు, మరోవైపు పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఇంధన ధరలు.. ఈ రెండు అంశాలు కలిసి సామాన్యుడిపై పెను భారం మోపుతున్నాయని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఈ పరిస్థితి ఆర్థిక వృద్ధికి సైతం గండికొట్టే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఈ ధరల పెరుగుదల ప్రభావం తమపై ఎలా ఉందో కొందరు అమెరికన్లు జిన్హువా న్యూస్ ఏజెన్సీతో పంచుకున్నారు. "నమ్మకద్రోహంగా అనిపిస్తోంది. మా జీవితాలు బాగు చేస్తారని ట్రంప్‌కు ఓటేశాను" అని కాలిఫోర్నియాకు చెందిన 66 ఏళ్ల కేటీ పెర్యే ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనంతో పనిచేస్తున్న ఆమె, తన మనవడితో కలిసి జీవిస్తున్నారు. ట్రంప్ అధికారంలోకి రాకముందు తన నెలవారీ ఖర్చులు 2,300 డాలర్లు (రూ. 2,16,704) ఉండేవని, ఇప్పుడు అవి 2,500 డాలర్లు (రూ. 2,35,548) దాటాయని, దీంతో కుటుంబాన్ని పోషించడం భారంగా మారిందని ఆమె వాపోయారు.లాస్ ఏంజెలెస్‌కు చెందిన 34 ఏళ్ల క్రిస్టియన్ డెవిటో కూడా ఇదే రకమైన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు నెలల్లో తన నెలవారీ బిల్లులు 15 శాతం పెరిగాయని తెలిపారు. "ప్రయాణ ఖర్చులు వారానికి 50 నుంచి 70 డాలర్లకి పెరిగాయి. ఇప్పుడు ఆహారం కూడా తగ్గించుకోవాల్సి వస్తోంది" అని ఆయన అన్నారు. ప్రభుత్వ గణాంకాలు కూడా ఈ ఆందోళనలను బలపరుస్తున్నాయి. యూఎస్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ ప్రకారం మార్చిలో ఇంధన ధరలు 10.9% పెరగ్గా, గ్యాసోలిన్ ధరలు ఏకంగా 21.2% పెరిగాయి.టారిఫ్‌ల వల్ల వినియోగదారులపై పడే భారం దాదాపు సమానంగా ఉంటుందని ఫెడరల్ రిజర్వ్ పరిశోధనలో తేలింది. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అంచనా ప్రకారం కెనడా, మెక్సికో, చైనా నుంచి దిగుమతులపై విధించిన టారిఫ్‌ల వల్ల సగటు అమెరికన్ కుటుంబంపై ఏటా 1200 డాలర్ల (రూ. 1,13,063) అదనపు భారం పడుతుంది. ధరల ఒత్తిడి కొనసాగితే, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి వడ్డీ రేట్లను ఎక్కువ కాలం పాటు అధికంగానే ఉంచుతామని ఫెడరల్ రిజర్వ్ ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఇది క్రెడిట్ కార్డులు, ఆటో లోన్‌లపై భారాన్ని మరింత పెంచుతుంది. "త్వరలోనే మంచి వార్త వస్తుందని ఆశిస్తున్నాను. ఇలాంటి మరో ఏడాదిని మేము తట్టుకోలేము" అని కేటీ పెర్యే తన నిస్సహాయతను వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. 'ఎక్స్' వేదికగా కేటీఆర్, హరీశ్ రావు ట్వీట్

**బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు.. ఒక విప్లవమన్న కేటీఆర్**

**నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని వ్యాఖ్య**

**తెలంగాణ జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్న హరీశ్ రావు**



బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని, ఇది ఒక విప్లవమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా ఈరోజుతో పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని తెలిపారు. స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం రెపరెపలాడుతూసిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకను జరుపుకుంటున్న సన్నివేశం ఇది అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల మైలురాయిని అధిగమించిన మహోజ్వల లాంగ్ మార్చ్ అని తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు, నాయకులకు, ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిన ప్రపంచానికి అందించింది: హరీశ్ రావుబీఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కవితారూపంలో పార్టీ గురించి ట్వీట్ చేశారు."నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక,తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక.. భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ రాసుకొచ్చారు.పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో 'రేవంత్ పోవాలి, కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతుందని పేర్కొన్నారు. సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో అదే నినాదం వినిపిస్తోందని అన్నారు.ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తియే బీఆర్ఎస్ అన్నారు. గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదని తెలిపారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదని హరీశ్ రావు పేర్కొన్నారు.

# ఏపీ-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత

**ఒడిశా అధికారులపై మంత్రి సంధ్యారాణి ఫైర్**

**ఏపీ-ఒడిశా సరిహద్దులోని కొఠియాలో జనగణన విషయంలో వివాదం**

**ఒడిశా అధికారులకు సహకరించని ఇద్దరు స్థానిక గిరిజనుల అరెస్ట్**

**ఒడిశా అధికారుల తీరుపై ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం**

**అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**సీఎం చంద్రబాబు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని మంత్రి వెల్లడి**




ఆంధ్రప్రదేశ్-ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న కొఠియా గ్రామాల వివాదం మరోసారి భగ్గుమంది. జనగణన సేకరణ కోసం వచ్చిన ఒడిశా అధికారుల చర్యలతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు స్థానిక గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.వివరాల్లోకి వెళితే... పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం గంజాయిభద్ర పంచాయతీ పరిధిలోని ఎగువశెంబి గ్రామంలో ఒడిశా అధికారులు శనివారం జనగణన చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడి గిరిజనులు తాము ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారమని, ఒడిశా అధికారులకు ఎలాంటి వివరాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. తమ వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నమోదు చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ క్రమంలో ఒడిశా అధికారుల చర్యలను వ్యతిరేకించిన తాడంగి చిరంజీవి, తాడంగి పిలుకులు అనే ఇద్దరు స్థానికులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఒడిశా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని తమ రాష్ట్రానికి తరలించారు. ఈ విషయం తెలియగానే ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో స్పందించారు.ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దులోని 21 గ్రామాల్లో ఒడిశా పోలీసులు తరచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరుడికి నచ్చిన చోట జీవించే హక్కు ఉందని, అమాయక గిరిజనులను బెదిరించి, అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఏపీ భూభాగంలోకి వచ్చి ఒడిశా అధికారులు పెత్తనం చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన ఇద్దరినీ తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాజా ఘటనతో కొఠియా వివాదం మరోసారి తెరపైకి రాగా, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం

**అదుపులోకి తెచ్చిన అధికారులు**

**జీవకోన సమీపంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం దగ్ధం**

**అదుపులోకి తెచ్చిన అటవీ, టీటీడీ, అగ్నిమాపక శాఖల సిబ్బంది**

**అధిక ఉష్ణోగ్రతల వల్లా?, ఆకతాయిల పనా అనే కోణంలో అధికారుల విచారణ**

**ఎర్రచందనం గిడ్డంగులకు ముప్పు లేకుండా చర్యలు**



పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉద్ధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి.ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

# భువనేశ్వర్‌లో దారుణం ఎంబీఏ విద్యార్థినిపై కిరాణా వ్యాపారి అత్యాచారం

**సరుకులు డెలివరీ చేసేందుకు వచ్చిన కిరాణా వ్యాపారి ఘాతుకం**

**బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలు సేకరించిన అధికారులు**



భువనేశ్వర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎంబీఏ చదువుతున్న ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కిరాణా దుకాణదారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌కు చెందిన 20 ఏళ్ల యువతి స్థానికంగా ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఓ అద్దె ఇంట్లో ఉంటోంది.శుక్రవారం రాత్రి ఆమె రూమ్‌మేట్ ఊర్లో లేని సమయంలో ఈ ఘటన జరిగింది. బాధితురాలు దగ్గరలోని కిరాణా షాపు నుంచి కొన్ని సరుకులు ఆర్డర్ చేసింది. సరుకులు డెలివరీ చేసేందుకు వచ్చిన నిందితుడు ఇంట్లో ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించి అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై బాధితురాలు శనివారం ఇన్ఫో వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే స్పందించి, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 64(1), 62 కింద కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర పక్కా ఆధారాలు సేకరించిన తర్వాత నిందితుడిని ఆదివారం అరెస్ట్ చేశారు. బాధితురాలి వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ముందు నమోదు చేసి, వైద్య పరీక్షలు కూడా పూర్తి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# ఎక్సైజ్ కేసులో కీలక మలుపు

**విచారణను బహిష్కరించిన కేజ్రీవాల్**

**హైకోర్టు విచారణకు హాజరుకాబోనని జడ్జికి లేఖ రాసిన కేజ్రీవాల్**

**న్యాయంపై నమ్మకం పోయిందని, సత్యాగ్రహ మార్గాన్ని ఎంచుకున్నానని వెల్లడి**

**వ్యక్తిగతంగా కానీ, లాయర్ ద్వారా కానీ విచారణకు రాబోనున్న 'ఆప్' చీఫ్**

**జడ్జిని మార్చాలన్న తన అభ్యర్థనను గతంలో కోర్టు తోసిపుచ్చిందని వెల్లడి**

**జస్టిస్ స్వర్ణకాంత నిర్ణయంపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తానని ప్రకటన**



ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో జరుగుతున్న విచారణకు తాను వ్యక్తిగతంగా గానీ, తన లాయర్ ద్వారా గానీ హాజరుకాబోనని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం విచారణ జరుపుతున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మకు ఆయన నేరుగా లేఖ రాశారు."జస్టిస్ స్వర్ణకాంత గారి నుంచి నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోయింది. అందుకే నేను మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నాను" అని కేజ్రీవాల్ తన లేఖలో పేర్కొన్నారు. తన అంతరాత్మను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నానని, జస్టిస్ స్వర్ణకాంత నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసే హక్కును వినియోగించుకుంటానని ఆయన తెలిపారు.గతంలో ఇదే కేసు విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకోవాలని కోరుతూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె విచారణలో నిష్పక్షపాతంగా వ్యవహరించరనే అనుమానం తనకు ఉందని ఆరోపించారు. అయితే, ఈ పిటిషన్‌ను జస్టిస్ శర్మ కొట్టివేశారు. నిరాధారమైన ఆరోపణలు, ఊహాజనిత అనుమానాలతో జడ్జిని మార్చలేమని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. తన కుటుంబ సభ్యుల వృత్తిని ప్రస్తావిస్తూ చేసిన ఆరోపణలను కూడా ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ తాజాగా విచారణకు హాజరుకాకూడదని నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బంగారం ధరలు పెరిగాయి

### ఈ రోజు పసిడి రేటు పెరిగి ఎంత పలుకుతుందంటే

పశ్చిమాసియాలో రాజకున్న ఆగ్రహజ్వాలలు ఇప్పట్లో చల్లారే పరిస్థితులు కనపడటం లేదు. దీని ప్రభావం బంగారం ధరల మీద పడుతోంది. అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవతుతోంది. అమెరికా-ఇరాన్ యుద్ధంతో నెలకున్న ఆందోళనకర పరిస్థితులు మార్కెట్లను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతున్నాయి. పెట్టుబడిదారులు వణికిపోతున్నారు. తాజాగా బంగారం ధరలు పైకి ఎగబాకాయి. గత కొద్ది రోజుల నుంచి తగ్గుముఖం పడుతూ వచ్చిన ధరలు ఈ రోజు మళీ పెరిగాయి. ఏప్రిల్ 27, సోమవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +శీశ్రీ౹ ధర రూ.38 పెరిగి రూ.15,442 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.35 పెరిగి రూ.14,155 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.29 పెరిగి రూ.11,582 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,800 పెరిగి రూ.15,44,200 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.3,500 పెరిగి రూ. 14,15,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,900 పెరిగి రూ.11,58,200 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,55,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,42,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,18,700 గా నమోదైంది. ౹ాశ్రీంశీ =ఖ్రు౹ బంగారం, వెండి కొనుగోలుపై పెట్టుబడిదారులకు కీలక సూచన.. అప్పటివరకు కొనడం వాయిదా వేసుకోమంటున్న బులియన్ నిపుణులు ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,41,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,870 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,470 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,41,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,870 గా నమోదైంది. మీ



ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వాహనదారులకు బిగ్ అలర్ట్!




ఆ ఫ్లైఓవర్ క్లోజ్! అటు వెళ్తే ఇరుక్కుపోయినట్టే!

భాగ్యనగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఉప్పల్ రింగ్ రోడ్డు ఒకటి. మీరు గనుక ఈ రూట్‌లో రెగ్యులర్‌గా ప్రయాణించే వారైతే మీకు ఒక ముఖ్యమైన అలర్ట్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వేగం పెరగడంతో, అధికారులు రింగ్ రోడ్డును తాత్కాలికంగా మూసివేశారు. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు కొత్త రూట్ మ్యాప్‌ను ప్రకటించారు. హైదరాబాద్ లో ఇప్పటికే పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలకు తోడు, ఈ పనులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బస్సు ప్రయాణికులకు గమనిక సాధారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు బస్టాండ్ దగ్గర హన్మకొండ, వరంగల్ వైపు వెళ్లే బస్సులు ఆగుతుంటాయి. అయితే ఇప్పుడు ఆ బస్టాండ్‌ను నల్లచెరువు సమీపంలోని తాత్కాలిక స్టాప్‌కు మార్చారు. అంటే మీరు వరంగల్ హైవే వైపు వెళ్లాలంటే ఇకపై పాత రింగ్ రోడ్డు దగ్గర కాకుండా, అధికారులు సూచించిన కొత్త ప్రదేశానికి చేరుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల చాలామంది ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. ఎటు నుంచి ఎటు వెళ్ళాలి (కొత్త రూట్ మ్యాప్) ట్రాఫిక్ మళ్లింపులు ఇలా ఉన్నాయి.. బోడుప్పల్ వైపు నుంచి వచ్చే వారు: ఏషియన్ థియేటర్ జంక్షన్ నుంచి భాగ్యత్ లేఅవుట్ మీదుగా నాగోల్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వెళ్లే భారీ వాహనాలు: హబ్సిగూడ నుంచి నాచారం మీదుగా చెంగిచెర్ల వెళ్ళి, అక్కడ నేషనల్ హైవేను కలవాలి. చిన్న వాహనాలు (కార్లు, బైకులు): లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక ఉన్న మార్గం ద్వారా హైవేకి చేరుకోవచ్చు. ఎందుకు ఈ పనులు? హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం ఉప్పల్ - నారపల్లి మధ్య భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తోంది. దాదాపు 6.2 కిలోమీటర్ల మేర సాగే ఈ ఫ్లైఓవర్ పూర్తయితే, ఉప్పల్ జంక్షన్ వద్ద గంటల తరబడి వేచి ఉండే పని తప్పుతుంది. అయితే, స్థల సేకరణ , ఇతర సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే చాలా ఆలస్యమైంది. తాజా పనుల వల్లనైనా ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తవుతుందని నగరవాసులు ఆశిస్తున్నారు. జనం గుండెల్లో రైళ్లు.. ఎంత కాలం ఈ తిప్పలు? ఉప్పల్ రూట్‌లో నిత్యం ప్రయాణించే ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు ఈ వార్తతో ఆందోళన చెందుతున్నారు. అధికారులు రోడ్లు మూసివేసి, మళ్లింపులు అయితే విధించారు కానీ, ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వలేదు. మెట్రో స్టేషన్, బస్టాండ్ , నేషనల్ హైవే కలయికలో ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు ఒక 'ట్రాఫిక్ గందరగోళం'లా మారింది. వరంగల్ హైవేపై ప్రయాణించే వారు కనీసం గంట సమయాన్ని ముందే ప్లాన్ చేసుకోవడం మంచిది.

# తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు

### పాత రేట్లకే రిజిస్ట్రేషన్ పూర్తి చేసే ఛాన్స్!

తెలంగాణలో మే నెల ప్రారంభం నుంచి భూముల మార్కెట్ విలువలు పెరగనున్నాయి. ఈ నిర్ణయంతో ఇళ్లు, స్థలాలు కొనేవారిపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం మరింత పడనుంది. కొత్త ధరలు అమల్లోకి రాకముందే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని జనం రిజిస్ట్రేషన్ ఆఫీసులకు క్యూ కడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూములకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల సందడి నెలకొంది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , ఎల్బీ నగర్ పరిసరాల్లో కొనుగోలుదారులు చాలా వేగంగా అడుగులు వేస్తున్నారు. డెడ్‌లైన్ లోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించి, పాత ఛార్జీలకే పని పూర్తి చేసుకోవాలని చూస్తున్నారు. పెరగబోయే పన్నుల భారం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్లు ముందే పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. మార్కెట్ విలువల పెంపుతో ప్రభావం ఇలా.. ఈ ధరల సవరణ నగరం అంతటా ప్రభావం చూపనుంది. ఉదాహరణకు, కోటి రూపాయల విలువైన ప్రాపర్టీపై రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెరిగే అవకాశం ఉంది. పెంపు ఎంత శాతం ఉండాలనే దానిపై అధికారులు తుది కసరత్తు చేస్తున్నారు. మార్కెట్ విలువలను అసలు లావాదేవీల ధరలకు దగ్గరగా తీసుకురావడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఆస్తి విలువ ప్రస్తుత ఛార్జీలు కొత్త ఛార్జీలు (అంచనా) 50 లక్షలు 3.75 లక్షలు 4.25 లక్షలు 1 కోటి 7.50 లక్షలు 8.50 లక్షలు పరిసరాల్లో మార్కెట్ విలువల ట్రెండ్ కోకాపేట్, నార్సింగి వంటి ప్రాంతాల్లో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏరియాల్లో అభివృద్ధి వేగంగా ఉండటంతో ధరల పెంపు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న జోన్లలో మార్కెట్ విలువను 20 శాతం వరకు పెంచే యోచనలో అధికారులు ఉన్నారు. మే నెల గడువు లోపే డీల్స్ క్లోజ్ చేసుకుంటే కొనుగోలుదారులకు భారీగా డబ్బు ఆదా అవుతుంది. చివరి నిమిషంలో రద్దీని తట్టుకోవడానికి కొనుగోలుదారులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం ఉత్తమం. ముందుగా దరఖాస్తు చేసుకుంటే కొన్ని ఆఫీసుల్లో అదే రోజు అపాయింట్‌మెంట్ దొరికే వెసులుబాటు ఉంది. డాక్యుమెంట్లు ముందే సిద్ధం చేసుకుంటే రిజిస్ట్రేషన్ సమయంలో జాప్యం ఉండదు. రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్‌లో ధరలు అప్‌డేట్ కాకముందే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవడం మేలు. గడువు దగ్గరపడుతుండటంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఫుల్




బిజీగా మారింది. ఈ వారంలోనే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకునే వారు అదనపు ఛార్జీల భారం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొత్త ఇల్లు కొనే కుటుంబాలకు ఇది మంచి ఆర్థిక వెసులుబాటునిస్తుంది. ధరలు మారకముందే నిర్ణయం తీసుకుంటే పాత రేట్ల ప్రయోజనాన్ని పొందవచ్చు.

# నష్టాలు పూడ్చుకోవడానికి మైక్రోసాఫ్ట్ కొత్త ఎత్తుగడ

### ఉద్యోగులను తొలగించలేక

### స్వచ్ఛంద పదవీ విరమణ అమల్లోకి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు టెక్ ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి. ఈ క్రమంలో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తన చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భారీ స్థాయిలో స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఉద్యోగులను తొలగించే ప్రక్రియకు భిన్నంగా, గౌరవప్రదమైన నిష్క్రమణకు అవకాశం కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా లాభనష్టాల బేరీజు వేసుకుని ఉద్యోగులను అకస్మాత్తుగా తొలగించే పద్ధతికి భిన్నంగా, మైక్రోసాఫ్ట్ తన సుదీర్ఘకాలపు ఉద్యోగులకు గౌరవప్రదమైన రీతిలో సంస్థ నుండి నిష్క్రమించే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ నిర్ణయం ద్వారా అమెరికాలోని సంస్థ యొక్క మొత్తం వర్క్‌ఫోర్స్‌లో సుమారు 7 శాతం మంది, అంటే దాదాపు 8,750 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందే అవకాశం ఉంది. జూన్ 2025 నాటికి అమెరికాలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల సంఖ్య లక్షా పాతిక వేలకు చేరుకోవడంతో, సంస్థ తన వ్యయాలను తగ్గించుకోవడానికి ఈ మార్గాన్ని ఎంచుకుంది. ఈ పథకానికి అర్హత సాధించడం కోసం ఒక




ప్రత్యేకమైన '70 మార్కు' సూత్రాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, ఒక ఉద్యోగి వయస్సు, మైక్రోసాఫ్ట్‌లో వారు పనిచేసిన సంవత్సరాల సంఖ్యను కలిపితే వచ్చే మొత్తం 70 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. ఉదాహరణకు, 55 ఏళ్ల వయస్సు ఉండి 15 ఏళ్ల సర్వీసు ఉన్నవారు దీనికి అర్హులవుతారు. అయితే, ఈ అవకాశం కేవలం సీనియర్ డైరెక్టర్ స్థాయి, అంతకంటే తక్కువ హోదాలో ఉన్నవారికి మాత్రమే పరిమితం చేయబడింది. సంస్థలోని అతి ముఖ్యమైన సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులు, సేల్స్ ప్రోత్సాహక పథకాల పరిధిలో ఉన్నవారిని ఈ ప్రక్రియ నుండి మినహాయించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీ కోల్‌మన్ తన మెమోలో పేర్కొన్నట్లుగా, ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ఉద్యోగులు మైక్రోసాఫ్ట్ ఇచ్చే ఉదారమైన ఆర్థిక మద్దతుతో తమ భవిష్యత్తు ప్రణాళికలను తమకు నచ్చిన విధంగా రూపొందించుకోవచ్చు. ౹ాశీషవతీవ౹ దీఎ౹ాశ్రీంశీ మైక్రోసాఫ్ట్ 'బైఅవుట్' ఆఫర్: ఉద్యోగం వదిలేస్తే డబ్బులు.. అసలు ఏంటి ఈ స్కీమ్? మైక్రోసాఫ్ట్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు, ఆశించిన స్థాయిలో రాని ఆదాయం. మైక్రోసాఫ్ట్ తన ప్రతిష్టాత్మక సేవలైన '365 కోపైలట్' కోసం భారీగా ఖర్చు చేస్తోంది. అయినప్పటికీ, దాని మొత్తం 45 కోట్ల మంది కస్టమర్లలో కేవలం 3 శాతం మంది మాత్రమే ప్రస్తుతం ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు పెడుతోంది. జపాన్‌లో ఏఐ కోసం నాలుగేళ్లలో 10 బిలియన్ డాలర్లు కేటాయించడమే కాకుండా, తాజాగా ఆస్ట్రేలియాలో ఏఐ క్లౌడ్ మౌలిక సదుపాయాల కోసం 18 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. ఇది ఆ దేశంలో మైక్రోసాఫ్ట్ చేసిన అతిపెద్ద పెట్టుబడిగా నిలిచింది.

## ఇండియాలో ఫ్రీగా వాడుతున్న ఈ 5 ఫీచర్లు



విదేశాల్లో చాలా కాస్ట్లీ అని తెలుసా మనం రోజూ వాడే చాలా సేవలు ప్రపంచవ్యాప్తంగా ఒకేలా ఉంటాయని మనం అనుకుంటాం. ఒక దేశంలో ఏదైనా సర్వీస్ కోసం డబ్బులు కడుతున్నారంటే, మిగతా చోట్ల కూడా అలాగే ఉంటుందని భావిస్తాం. కానీ ఇండియా , అమెరికా మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను గమనిస్తే ఆ ఆలోచన పూర్తిగా మారిపోతుంది. భారతీయులకు సహజంగా లభించే ఎన్నో సేవలకు అమెరికన్లు ప్రతి నెలా భారీగా సొమ్ము చెల్లిస్తుంటారు. యూపీఐ - భారతీయ అద్భుతం ముందుగా డబ్బులు పంపే విధానం గురించి మాట్లాడుకుంటే.. ఇండియాలో ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా క్షణాల్లో డబ్బులు పంపుతాం. దీనికి రూపాయి కూడా అదనపు ఛార్జీ ఉండదు. కానీ అమెరికాలో పరిస్థితి వేరు. అక్కడ వెన్మో లేదా జెల్లే వంటి యాప్స్ వాడినా, ఇన్‌స్టంట్ ట్రాన్స్‌ఫర్ కావాలంటే ఒక్కోసారి ఫీజు కట్టాల్సి ఉంటుంది. అంతేకాదు, అక్కడ బ్యాంక్ అకౌంట్ మెయింటెనెన్స్ కోసం కూడా ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించాల్సి రావడం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మన దగ్గర జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ , ఉచిత డిజిటల్ పేమెంట్స్ ఒక విప్లవం అనే చెప్పాలి. మొబైల్ డేటా , కాల్స్ ఇండియాలో లభించే మొబైల్ ప్లాన్స్ ప్రపంచంలోనే అత్యంత చౌకైనవి. తక్కువ ధరకే అన్‌లిమిటెడ్ కాల్స్, ఎస్ఎమ్ఎస్ , ప్రతిరోజూ డేటా లభిస్తుంది. అదే అమెరికాలో ఇలాంటి సేవలు కావాలంటే భారీగా ఖర్చు చేయాలి. అక్కడ చాలా వరకు బేసిక్ ఫీచర్లు కూడా ప్రీమియం ప్యాకేజీల రూపంలో అమ్ముతుంటారు. మన దగ్గర లభించే ఈ "ఆల్-ఇన్-వన్" సౌలభ్యం వారికి ఒక కల. మిస్డ్ కాల్ సంస్కృతి మరో ఆసక్తికరమైన విషయం "మిస్డ్ కాల్". మన దేశంలో ఇది ఒక సైగ లాంటిది. అవతలి వ్యక్తికి ఫోన్ చేయమని చెప్పడానికి లేదా డెలివరీ బాయ్‌కు సిగ్నల్ ఇవ్వడానికి మనం మిస్డ్ కాల్ ఇస్తాం. దీనికి పైసా ఖర్చు ఉండదు. కానీ అమెరికాలో ఇలాంటి ప్రతి చిన్న అవసరానికి మెసేజ్ లేదా వాయిస్ మెయిల్ సబ్‌స్క్రిప్షన్లు వాడుతుంటారు. ఇక్కడ సిస్టమ్స్ అన్నీ సామాన్యుడికి అందుబాటులో ఉండేలా రూపొందించబడ్డాయి. సదుపాయాలు , సబ్‌స్క్రిప్షన్లు అమెరికాలో క్లౌడ్ స్టోరేజ్ కావాలన్నా, యాడ్-ఫ్రీ మ్యూజిక్ వినాలన్నా, లేదా ఫాస్ట్ కస్టమర్ సపోర్ట్ కావాలన్నా ఏదో ఒక మంత్లీ ప్లాన్ తీసుకోవాలి. కానీ ఇండియాలో ప్రభుత్వ , ప్రైవేట్ సేవలు చాలా వరకు సామాన్యుడికి భారం కాకుండా డిజైన్ చేయబడ్డాయి. ఉదాహరణకు రైల్వే టికెట్ బుకింగ్ లేదా ఇతర ప్రభుత్వ సేవలను మనం అతి తక్కువ ఖర్చుతో మొబైల్ యాప్స్ ద్వారా పొందుతున్నాం. అమెరికాలో ఇలాంటి వాటికి తరచుగా థర్డ్ పార్టీ సర్వీస్ ఫీజులు తోడవుతాయి. నిజానికి ఇది కేవలం డబ్బు ఆదా చేయడం గురించి మాత్రమే కాదు, ఒక దేశం తన ప్రజలకు సేవలను ఎంత సులభంగా అందిస్తుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. మన దగ్గర టెక్నాలజీ అనేది విలాసం కాదు, అది ఒక అవసరం. అందుకే మన సిస్టమ్స్ అన్నీ ఫ్రిక్షన్ లేకుండా, తక్కువ ఖర్చుతో, సబ్‌స్క్రిప్షన్స్ లేకుండా పని చేస్తాయి. అమెరికాలో ఏదైతే ప్రీమియం ఫీచర్‌గా అమ్ముతారో, అది మనకు ఇక్కడ సాధారణ జీవనశైలిలో భాగం. ఈ వ్యత్యాసాన్ని గమనించినప్పుడు భారతీయ డిజిటల్ వ్యవస్థ ఎంత శక్తివంతమైనదో మనకు అర్థమవుతుంది. అందుకే భారతీయులు అనుభవిస్తున్న ఈ డిజిటల్ స్వేచ్ఛ నిజంగా గర్వించదగ్గ విషయం.

## ఆఫర్ 80 లక్షలు.. చేతికి వచ్చేది 40..లక్షలు..

### మిగతాది ఏమైందో తెలిస్తే నవ్వు ఆపుకోలేరు!



సాధారణంగా ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు కోట్లల్లో ప్యాకేజీలు రావడం మనం చూస్తుంటాం. రీసెంట్ గా ఒక ఆఫ్రికన్ కంపెనీ ఐఐఎం కలకత్తా విద్యార్థులకు రూ. 80 లక్షల భారీ వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసింది. వినడానికి ఇది ఎంతో గొప్పగా అనిపించినా దాని వెనుక ఉన్న అసలు ట్విస్ట్ తెలిస్తే మాత్రం ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ స్టోరీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అసలు విషయం ఏంటంటేపాపులర్ పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా.. ప్రముఖ ఎంట్రప్రెన్యూర్ అమన్ దత్తర్వాల్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఐఐఎం కలకత్తా ప్లేస్‌మెంట్స్ సమయంలో ఒక ఆఫ్రికన్ కంపెనీ రూ. 80 లక్షల సీటీసీ ఆఫర్ చేసింది. అయితే, ఆ 80 లక్షల్లో కేవలం 40 లక్షలు మాత్రమే ఫిక్స్‌డ్ శాలరీ అని, మిగిలిన 40 లక్షలు 'కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్' కోసం కేటాయించారని ఆయన చెప్పారు. అంటే ఒకవేళ సదరు ఉద్యోగిని ఎవరైనా కిడ్నాప్ చేస్తే, ఆ డబ్బును విమోచన క్రయధనం కింద చెల్లించడానికి కంపెనీ ముందే పక్కన పెడుతుందన్నమాట!సీటీసీ వర్సెస్ ఇన్ హ్యాండ్ శాలరీచాలా కంపెనీలు తమ ప్యాకేజీని పేపర్ మీద చాలా ఎక్కువగా చూపిస్తాయి. దీన్నే 'సీటీసీ' లేదా కాస్ట్ టు కంపెనీ అంటారు. కానీ, చేతికి వచ్చే సరికి ఆ మొత్తం సగానికి తగ్గిపోతుంటుంది. ఈ కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ వ్యవహారంపై కుశాల్ లోధా స్పందిస్తూ.. "ఇదొక రకమైన స్కామ్ లాంటిదే. ఆ దేశాల్లో కిడ్నాప్‌లు చాలా కామన్ కాబట్టి కంపెనీలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటాయి. కానీ దాన్ని కూడా శాలరీ ప్యాకేజీలో కలపడమే విడ్డూరం" అని పేర్కొన్నారు.నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "అట్లీస్ట్ వాళ్ళ దేశంలో న్యాయవ్యవస్థ బాలేదని నిజాయితీగా ఒప్పుకున్నారు" అని ఒకరు కామెంట్ చేయగా, మరొకరు "మరి కిడ్నాపర్లు 41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ అదనపు లక్షను వచ్చే ఏడాది శాలరీలో క్లెయిమ్ చేసుకోవచ్చా" అంటూ జోకులు పేలుస్తున్నారు. మరికొందరైతే "మన ఫ్రెండ్స్ తోనే కిడ్నాప్ చేయించుకుని, ఆ 40 లక్షలు కొట్టేయొచ్చు కదా" అంటూ ఫన్నీ సలహాలు ఇస్తున్నారు.టోలారం గ్రూప్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందిఈ వింత ఆఫర్ ఇచ్చిన కంపెనీ 'టోలారం గ్రూప్' అయి ఉండొచ్చని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కేవలం ఐఐఎం మాత్రమే కాకుండా, కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కంపెనీ ఇలాంటి వింతైన ప్యాకేజీ స్ట్రక్చర్ ను ఫాలో అవుతుందని నెటిజన్లు చెబుతున్నారు. ఏది ఏమైనా, ఉద్యోగంలో చేరే ముందు కేవలం పెద్ద అంకెలను చూసి మోసపోకుండా, ఇన్ హ్యాండ్ శాలరీ ఎంతో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం



హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.


తొలివార్త
RNI : TGTEL/25/A0357
మంగళవారం 28 - 04 - 2026

## అది స్త్రీకి దేవుడు ఇచ్చిన హక్కు



'పిల్లల్ని కనడానికి పెళ్లే అవసరం లేదు. ఒక ప్రాణానికి జన్మనివ్వాలనే కోరికను సామాజిక హోదాతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు' అంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది సహజనటి నిత్యామీనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. కానీ కొందరు పెళ్లి లేనిదే జీవితమే వ్యర్థం అన్నట్టు మాట్లాడుతుంటారు. వారికి నేను వ్యతిరేకం. మరో జీవికి జన్మనివ్వడం అనేది జన్మతహః స్త్రీకి భగవంతుడిచ్చిన హక్కు. దానికి పెళ్లితో ప్రమేయం లేదు. తల్లి కావాలనుకోవడం పూర్తిగా వ్యక్తిగత నిర్ణయం' అని పేర్కొన్నది నిత్యామీనన్.


## పోలీస్‌ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్‌ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.

## మంగాపురం బాలు

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని తెరంగేట్రం చేస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. డా.మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రషా తడానీ కథానాయిక. ఆర్‌ఎక్స్ 100, మంగళవారం చిత్రాల ఫేం అజయ్ భూపతి దర్శకత్వంలో పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్రనిర్మాత సి.అశ్వనీదత్ సమర్పకుడు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో యాక్టర్ బ్రహ్మాజీ 'బాలు' అనే ఓ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. మైక్ పట్టుకొని హ్యాపీ వైబ్‌లో కనిపిస్తున్న బ్రహ్మాజీని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఇందులో ఆయన పోషిస్తున్న బాలు పాత్ర ప్రేక్షకుల్ని పక్కాగా ఎంటర్‌టైన్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈచిత్రానికి కెమెరా: జయకృష్ణ ఐఎస్‌సీ, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: చందమామ కథలు



## ఊహకందని కలయిక?

'అఖండ 2' తర్వాత బోయపాటి శ్రీను ఏ హీరోతో సినిమా చేస్తారు? అనేది ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. బన్నీతో బోయపాటి సినిమా ఉంటుందనే వార్త కూడా మీడియా సర్కిల్స్‌లో వినిపించింది. అయితే.. బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమాతో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది దాకా ఆయన దొరకడం కష్టం. మిగతా స్టార్ హీరోలు కూడా వారివారి ప్రాజెక్టులతో బిజీబిజీగా ఉన్నారు. దాంతో బోయపాటి తన నెక్స్ట్ సినిమాను ఎవరితో చేస్తారు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా, తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన కోలీవుడ్ హీరో కార్తీతో బోయపాటి సినిమా చేయనున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఓ వార్త వెలుగు చూసింది. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఎంటర్‌టైనర్లను ఎక్కువగా చేసే కార్తీ.. బోయపాటి సినిమా చేస్తే అది నిజంగా ఆడియన్స్‌కి సర్‌ప్రైజే. కార్తీ కూడా ఓ కొత్త ప్రయత్నం చేసినట్టే. మరి ఈ వార్తలో నిజం ఎంత ఉందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



## లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.



## అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న సామాన్యుడి కథ



'దర్శకుడు విఘ్నేష్‌రాజా గొప్ప సినిమా తీశాడు. అతని పేరు భవిష్యత్‌లో బాగా వింటారు. అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న ఓ సామాన్యుడి కథ ఇది. నిర్మాత సపోర్ట్ వల్లే సినిమా బాగా వచ్చింది. నమిత ప్రతిభ గల నటి. కెమెరా ముందు విశ్వరూపం చూపించింది. మంచి నటీనటులు ఇందులో భాగమయ్యారు. జీవి ప్రకాశ్ అద్భుతమైన పాటలు ఇచ్చాడు. గ్లోబల్‌గా నచ్చే కాన్సెప్ట్ ఇది. ఏప్రిల్ 30న వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి ' అని తమిళ అగ్ర నటుడు ధనుష్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కర'. మమితాబైజు కథానాయిక. విఘ్నేష్ రాజా దర్శకుడు. ఐషరీ కె.గణేశ్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'గొప్ప టీమ్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. నటుడిగా నాకు ధనుష్ ఆదర్శం. ఈ సినిమాలో ఆయన అద్భుతంగా నటించినట్టు ట్రైలర్ చెబుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురుచూస్తున్నా. ఆల్‌ది బెస్ట్ 'కర' టీమ్' అని సాయిదుర్గతేజ్ అన్నారు. కె.ఎస్.రవికుమార్, కుష్మిత గణేశ్ తదితర చిత్రబృందంతోపాటు దర్శకులు వెంకీ అట్లూరి, బుచ్చిబాబు సానా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY, PRIYADARSHINI PARK BESIDE, SAROOR NAGAR, RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040